# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 21, డిసెంబర్ 2025 | 16 పేజీలు




2వ పేజీలో...

## త్వరలో కొండగట్టుకు పవన్ కళ్యాణ్?

టిటిడి నుండి గదుల నిర్మాణానికి 36 కోట్లు ఆమోదం

అంజన్న సన్నిధిలో ఇచ్చిన హామీ నెరవేర్చుకుంటున్న పవన్

కొండగట్టు లో టిటిడి ఇంజనీరింగ్ అధికారుల సమీక్ష

మల్యాల, ప్రభాతవార్త



## సురక్షిత డ్రైవింగ్‌తో.. ప్రమాదాల నివారణ

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సురక్షిత డ్రైవింగ్ విధానంతో రహదారి ప్రమాదాలను నివారించవచ్చని, దీనిపై రోడ్డు భద్రత మాసోత్సవాలలో విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, రవాణా శాఖ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ డీజీ మహేష్ భగవత్ లతో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల 2026 నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా రహదారి భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టి మాసోత్సవాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ప్రతిరోజు ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, రహదారి భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు తగ్గుతాయని మంత్రి

2లో..



2లో..

## అంజన్న ఆలయంలో అటవీ శాఖ హద్దుల కిరికిరి

ఎండోమెంట్ ,ఫారెస్ట్ శాఖల మధ్య వివాదం

హద్దుల మార్కింగ్ తీరుపై భక్తుల ఆగ్రహం

కొండగట్టు అంజన్న భూములను రక్షించాలని డిమాండ్

ఆలయం ముందు విశ్వహిందూ పరిషత్ నిరసన దీక్ష

ఇంచు స్థలం వదిలిపెట్టేది లేదు: ఈవో శ్రీకాంత్‌రావు

మల్యాల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అటవీశాఖ, ఆలయ అధికారుల మధ్య సమన్వయ లోపంతో అటవీ భూములు, ఆలయ పరిధి లోని నిర్మాణాలు, పరస్పర వాదనలు చివరికి ఆలయంలో ఫారెస్ట్ అధికారులు మార్కింగ్ చేపట్టడం రెండు శాఖల మధ్య వివాదం తీవ్ర స్థాయికి చేరింది, ఆలయంలో ఫారెస్ట్ అధికారులు సుమారు



2లో..

## రామగుండంలో 'మరణ మందుల' విక్రయం!.

ఎక్స్‌పైరీ మందులతో ప్రజల ప్రాణాలపై ప్రయోగాలు

డ్రగ్ అధికారులు ఉన్నట్టా? లేనట్టా?

గోదావరిఖని, ప్రభాతవార్త

రామగుండం నియోజకవర్గంలో ప్రజల ప్రాణాలకు విలువ లేకుండా పోయింది. కాలం చెల్లిన మందులను బహిరంగంగా విక్రయిస్తూ కొందరు మెడికల్ షాపులు 'మరణపు వ్యాపారం' చేస్తున్నాయి. ఇది అక్రమం మాత్రమే కాదు, నేరం కూడా. అయినా డ్రగ్ అధికారులు మాత్రం కళ్లుమూసుకుని కూర్చోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. గోదావరిఖని నుంచి ఎన్టీపీసీ వరకు, బస్తీల్లోని మెడికల్ షాపుల్లో ఎక్స్‌పైరీ డేట్ దాటిన మాత్రలు, సిరప్‌లు, ఇంజెక్షన్లు యథేచ్ఛగా అమ్ముతున్నారు. పేదలు, కార్మికులు ప్రశ్నించలేరన్న ధీమాతో షాపుల

## సురక్షిత డ్రైవింగ్‌తో రహదారి ప్రమాదాల నివారణ

(మొదటి పేజీ తరువాయి..)

వివరించారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు రహదారి భద్రత నియమాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్స వాల కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీల సమావేశాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని, జిల్లాలో రోడ్లపై తరచు ప్రమాదాలు సంభవించే ప్రదేశాలను గుర్తిస్తూ తన రక్షణ చర్యలను చేపట్టాలని మంత్రి సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వాహన చోదకులందరూ సీట్ బెల్ట్, హెల్మెట్ లు ధరించేలా పర్యవేక్షణ ఉంచాలని మంత్రి తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్స వాల కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఆర్అండ్‌బీ, మరియు పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయంలో అటవీశాఖ హద్దుల కిరికిరి

(మొదటి పేజీ తరువాయి..)

ఆరున్నర ఎకరాల స్థలం రిజర్వ్ ఫారెస్ట్ కు చెందుతుందని, ఈ మేరకు ఇటీవల పలు చోట్ల మార్కింగ్ చేపట్టడం వివాదానికి దారి తీసింది, దశాబ్దాలుగా నిర్మాణాలు జరిగినా నోరు మెదపని అటవీశాఖ, ఇప్పుడు అటవీ భూములు ఆలయ పరిధిలో ఉన్నాయని నోటీసులు జారీ ఆపై పలుచోట్ల హద్దులలో మార్కింగ్ చేయడం వివాదాస్పదం అయింది, దీంతో కొండగట్టులో మొదలైన రెండు శాఖల మధ్య నెలకొన్న వివాదం తెరపైకి చేరి తారస్థాయికి చేరుకుంది, ఈ వ్యవహారం కాస్త కొండగట్టులో భగ్గుమంటుంది, కాగా కొండగట్టు అంజన్న ఆలయంలో అటవీ శాఖ అధికారులు తీసుకున్న నిర్ణయం, పలుచోట్ల మార్కింగ్ చేయడం పట్ల భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని మరోవైపు విశ్వహిందూ పరిషత్ తో పాటు భక్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు, దీంతో కొండగట్టులో ఆలయ భూముల వివాదం తెరపైకి రావడంతో విశ్వ హిందు పరిషత్ నాయకులు అటవీ శాఖ అధికారుల తీరుపై మండిపడ్డారు, ఆలయం అభివృద్ధికి సహకరించాల్సింది పోయి హద్దులు పేరిట ఆలయ ప్రతిష్టకు దిగజార్చడం పద్ధతి కాదని వారు విమర్శించారు, ఇదిలా ఉండగా, అటవీశాఖ అధికారులు గతంలో కూడా నోటీసులు ఇచ్చి ఆలయ పరిధిలో రిజర్వు ఫారెస్ట్ తోపాటు పలు భూములు అటవీశాఖ పరిధిలోనే ఉన్నాయని పలుమార్లు సర్వేలు కూడా నిర్వహించారు, ఇందుకు దీటుగా ఆలయ అధికారులు కూడా ప్రత్యుత్తరాలు జరిపారు, ఈ వ్యవహారం అంతా ఒకటైతే, వైపు ఆలయ అధికారులేమో తాము లేనప్పుడు హద్దులు పెట్టారని సమన్వయం లేకపోవడం వల్ల ఇలా జరిగిందని పేర్కొంటున్నారు, ఏదేమైనా,రెండు శాఖల మధ్య నెలకొన్న వివాదం తారాస్థాయికి చేరాయి, అంజన్న భూముల ను పరిరక్షించి, ఆలయ భూములన్ని ఆంజనేయ స్వామి ఆలయానికి దక్కాలని, అధికారుల నిర్వాకంపై విశ్వహిందూ పరిషత్ నాయకులు శనివారం ఏకంగా ఆంజనేయస్వామి ఆలయం ముందు న్యాయం జరగాలని కోరుతూ, రాష్ట్ర గోశాల సంపర్క ప్రముఖురి రాధాకృష్ణారెడ్డి, జిల్లా విశ్వహిందూర్ పరిషత్ అధ్యక్షులు బోయినపల్లి పద్మాకర్ , మల్యాల విహెచ్పి నాయకులు యాగండ్ల లక్ష్మీ ‌ నారాయణ, ముద్దుగంటి రాజు బొబ్బిలి వెంకటస్వామి జిల్లా జనసేన పార్టీ నాయకులు బెక్కం జనార్ధన్ లు నిరసన దీక్ష కు దిగారు, ఆలయ పరిసరాలలోని భూములన్నీ కొండగట్టు అంజన్నకే చెందాలని, ఈవో అనుమతి లేకుండా భూముల చుట్టూ మార్కింగ్ చేసిన వాటిని వెంటనే తొలగించాలని, ఆ భూములను దేవాలయానికి చెందాలని అంతేకాకుండా కొండ చుట్టూ చేపడుతున్న గిరి ప్రదక్షణ పై హేళన చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని, కొండగట్టులో ఫారెస్ట్ అధికారులు మార్కింగ్ చేసిన భూములను ఆంజనేయ స్వామి ఆలయానికి చెందే విధంగా న్యాయం చేయాలని లేకుంటే, తమ దీక్షను రాష్ట్ర వ్యాప్తంగా చేస్తామని వారు డిమాండ్ చేశారు, భూముల వ్యవహారం లో ఫారెస్ట్ అధికారుల తీరుపై వెంటనే పరిష్కరించాలని, మార్కింగ్ లను తొలగించి , భూములన్నీ అంజన్నకే చెందాలని వారు కోరారు, ఈ సమస్య పరిష్కరించేందుకు కలెక్టర్ లేదా ఆర్డిఓ వచ్చి హామీ ఇవ్వాలని ఈ సందర్భంగా వారు పట్టుబట్టారు, కాగా, ఆలయ ఈవో శ్రీకాంత్ రావు ,మల్యాల తహసిల్దార్ , సీఐ నీలం రవి దీక్ష విరమించాలని ప్రయత్నించారు, తమకు స్పష్టమైన హామీ ఇస్తేనే విరమిస్తామని పేర్కొనడంతో, ఆలయం లో ఒక్క ఇంచు స్థలం అటవీ శాఖకు పోనివ్వమని, అవసరమైతే దానికి బదులు వేరే స్థలం ఇవ్వడానికి ఆలోచిస్తామని , తాను లేనప్పుడు పెట్టిన మార్కింగ్ హద్దు రాళ్ళను తొలగిస్తామని , సమన్వయం లేకపోవడం వలన ఇలా జరిగిందని కొండగట్టు ఈ, ఓ శ్రీకాంత్ రావు వారికి హామీ ఇవ్వడం తో వారు దీక్ష విరమించారు, ఇదిలా ఉండగా రెండో శాఖల మధ్య అవగాహన రాహిత్యమా? సమన్వయ లోపమా? ఇంతకాలం లేని వివాదం ఇప్పుడే ఎందుకు తెరపైకి వచ్చింది? అని భక్తులు చర్చించుకుంటున్నారు, అంజన్న స్వామి ఆలయ భూముల పైనే ఇంత వివాదమా అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కార్యక్రమంలో విహెచ్పి జిల్లా కోశాధికారి మామిడాల రాములు సహాయ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్ స్థానిక నాయకులు పాల్గొన్నారు

## రామగుండంలో 'మరణ మందుల' విక్రయం!

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వాహకులు కాలం చెల్లిన మందులనే కొత్తవిగా చుట్టబెట్టడం దారుణం

**రోగం తగ్గడం కాదు.. ప్రాణాలకే ముప్పు!**

ఎక్స్‌పైరీ మందులు వాడి జబ్బు తగ్గకపోగా పరిస్థితి మరింత విషమిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. అలర్జీలు, వాంతులు, మూర్ఛలు వచ్చినా 'మందు తప్పు కాదు, శరీరం బలహీనంగా ఉంది" అంటూ మెడికల్ షాపుల నిర్వాహకులు బాధ్యత నుంచి తప్పించుకుంటున్నారు. ఇది స్పష్టంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమే.....

**డ్రగ్ శాఖ నిద్రలోనేనా?**

నియోజకవర్గంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు ఎప్పుడు జరుగుతున్నాయో ఎవరికి తెలియదు. జరుగుతున్నాయంటే అవి కేవలం పేరుకే అన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ముందస్తు సమాచారం ఇచ్చి తనిఖీలు చేయడంతో అక్రమ వ్యాపారులకు చెల్లాచెదురయ్యే అవకాశం కల్పిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.లంచాల లెక్కలే తనిఖీలకు అడ్డంకులా? అన్న ప్రశ్న ప్రజల్లో మార్మోగుతోంది.

**చట్టాలు కాగితాలకే పరిమితమా?**

డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ ఉందని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం.. రామగుండంలో మాత్రం ఆ చట్టం పనిచేయడం లేదు. ఎక్స్‌పైరీ మందులు పట్టుబడ్డా చర్యలు కనిపించకపోవడం అధికారుల వైఫల్యానికి నిదర్శనం.ఇక చాలు! ప్రజల సహనం తీరిపోయిందిఎక్స్‌పైరీ మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులను సీల్ చేయాలి, లైసెన్సులు రద్దు చేయాలి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రోడ్డెక్కి ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నారు.

## త్వరలో కొండగట్టుకు పవన్ కళ్యాణ్?

మల్యాల, ప్రభాతవార్త

తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధి కి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గదుల వసతికి ఇచిన హామీ నెరవేర వే రబోతుంది, ఈ మేరకు భక్తుల వసతి గదుల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు, ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి దేవస్థానం పాలక మండలి సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన మేరకు కొండగట్టు లో భక్తులకు 96 గదుల నిర్మాణం కు గాను 35 కోట్ల 19 లక్షల నిధులను మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు, పవన్ కళ్యాణ్ వారాహి వాహన పూజకు కొండగట్టుకు వచ్చిన సందర్భంగా, ఆలయం అర్చకులు, అధికారులు ఇక్కడ సమస్యలపై విన్నవించగా, స్పందించిన పవన్ కళ్యాణ్ 100 గదుల నిర్మాణం కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ మేరకు ఆయన అంజన్న ఆశీస్సులతో తాను డిప్యూటీ సీఎం అయినానని, కొండగట్టులో దీక్ష స్వాములు మాల విరమణ చేసేందుకు వస్తారని, అనంతరం తిరుమల తిరుపతి స్వామివారికి దర్శించుకుంటారని, ఇందుకోసం వారికి కొండగట్టులో వసతి గదులను నిర్మాణం జరిపించేందుకు టీటీడీ బోర్డుకు కోరడంతో నిధులు మంజూరు కి అంగీకరించారని తెలిసింది, కాగా,గదుల నిర్మాణాలు చేపట్టేందుకు గాను , శనివారం టీటీడీకి చెందిన ఇంజనీరింగ్ విభాగం అధికారులు కొండగట్టు కు వచ్చి గదుల నిర్మాణం ఏరియా పరిశీలించిన అనంతరం కొండగట్టు ఈవో శ్రీకాంత్ రావు తో సమావేశమయ్యారు, ఈ సందర్భంగా టిటిడి ఆధ్వర్యంలో నిర్మించే గదుల నిర్మాణం తదితరాంశాలపై పూర్తిస్థాయిలో సమీక్షించారు, కాగా ,అన్ని అనుమతులతో పాటు త్వరలోనే కొండగట్టు ఆలయానికి పవన్ కళ్యాణ్ వచ్చి శంకుస్థాపన చేస్తారని ప్రచారం జరుగుతుంది,



## జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

### పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

ఆదివారం జగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ...ఆర్థిక భారంతో పాటు సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువైపుల సమ్మతితో సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం !! కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని కక్షి దారులు వినియోగించుకోవాలని సూచించారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు

### అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ

### మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు

### రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త



రాత్రివేళలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా!!ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో శుక్రవారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు.అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు.మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు విధించేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు.జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిరక్ష ్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ !! డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ అదేశించారు. ముఖ్యంగా మద్యం మాత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టాలని అదేశించారు

# గంటన్న చెరువు తలుపు ధ్వంసానికి అపరిచితుల ప్రయత్నం

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన**
**డి.ఈ చక్రు నాయక్, అనిల్ స్థానిక సర్పంచ్**

బీర్ పూర్ ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామంలో చెరువు తలుపులు ధ్వంసం చేయడానికి అపరిచితులు ప్రయత్నించరు. కండ్లపల్లి గ్రామ శివారు లో ఉన్న గంటన్న చెరువు తలుపు గేట్లను గుర్తు తెలియని వ్యక్తులు పూర్తిగా ధ్వంసం చేయడానికి కుట్ర పన్నినట్లు గుర్తించిన స్థానికులు సంఘటన గ్రామ సర్పంచ్‌కు తెలియపరచగా స్థానికులతో కలిసి అధికారులకు విషయాన్ని తెలియపరిచారు. విషయం తెలుసుకున్న డి.ఈ, చక్రు నాయక్ ఏ.ఈ అనిల్ లు సంఘటన స్థలాన్ని సందర్శించి గేటు డ్యామేజ్ పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈ చక్రు నాయక్ , ఇంజనీర్ అనిల్ మాట్లాడుతూ కుట్రపూరితంగా ఎవరో కావాలని చెరువు తలుపులను ధ్వంసం చేయడానికి ప్రయత్నించారాని గేట్లు ధ్వంసం చేయడానికి ప్రయత్నించచఎంచినవారిని పట్టుకోవాలని దీనికి సంబంధించి వివరాలతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. స్థానికేతరులు రైతులు కాంగ్రెస్ నాయకులు సురేందర్ మాట్లాడుతూ ఎవరో కావాలని గేట్లు ధ్వంసం చేశారని ఈ కుట్ర పూరిత చర్య వెనుక ఎవరు ఉన్నా వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని అధికారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఇలాంటి సంఘటనలకు పూనుకోవడం చట్ట విరుద్ధమని స్థానిక రైతులు పేర్కొన్నారు. ఇది ఎవరో కావాలని చుట్టుపక్కల గ్రామాల వారా లేక చెరువులో తమ భూములలో వ్యవసాయం చేసుకోవడానికి అనుకూలంగా మార్చుకోవాలని చెరువులో భూమిలో ఉన్నవారు చేసిన కుట్రపూరిత చర్యగా రైతులు తెలుపుతున్నారు. ఏది ఏమైనా చెరువు తలుపులను ధ్వంసం చేయడానికి ప్రయత్నించడం వలన చెరువులో నీరు పూర్తిగా వెళ్లిపోయి రైతులకు వ్యవసాయం చేసుకోవడానికి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని ఇలా చేయడం చాలా బాధాకరమని వీలైనంత తొందరగా చెరువు తలుపులు డ్యామేజ్ ను కంట్రోల్ చేయడానికి మరమ్మత్తులు చేపించాలని స్థానిక అధికారులకు సురేందర్ విన్నపించారు. సానుకూలంగా స్పందించిన నాయకులు డ్యామేజ్ తీవ్రతను పరిశీలించి పై స్థాయికి రిపోర్టు పంపించినట్టు అవసరమైనంత వరకు రిపేర్లు అవసరమైతే వీలైనంత తొందరగా చేపిస్తామని అధికారులు తెలిపారు.

## బీర్‌పూర్ మండలంలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీర్పూర్ నందు మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహిం చినట్టు మండల విద్యాధికారి నాగభూషణం తెలిపారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ కాంపిటీషన్లో పాల్గొన్నట్టు తెలిపారు. ఈ కాంపిటేషన్లో మొదటి స్థానం కె.యువ చైతన్య జడ్.పి.హెచ్.ఎస్ కొల్వాయి,రెండవ స్థానంకె.అశ్విత్ జడ్పిహెచ్ఎస్ బీర్పూర్ ,మూడవ స్థానం జి.శ్రీనిధి జడ్పి హెచ్.ఎస్.ఎస్ నర్సింహులపల్లి కి చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి,మండల గణిత ఫోరం అధ్యక్షులు, కిరణ్ రఘుపతి ,మధు గారు గణిత ఉపాధ్యాయులు మరియు ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి శ్రీ నాగభూషణం బీర్పూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి , మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సి ఆర్ పి సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు..

## సర్పంచులు సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

రాయికల్ ప్రభాతవార్త:

ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులను రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన అందరికీ పథకాలు అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గోపి మాధవి,మాజీ సర్పంచ్ లు తంగెళ్ల రమేష్,అత్తినేని గంగారెడ్డి,మాజీ ఎంపీటీసీలు కొమ్ముల రాధ ఆదిరెడ్డి,చింతలపెల్లి గంగారెడ్డి,నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,బత్తిని భూమయ్య, మండ రమేష్, జకిలేటిహరీష్,ఏనుగంటి రవి,బాపురపు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**జగిత్యాల రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉమా సాగర్**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 21న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను త్వరితగతిన,తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్న క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ చలానాలు, సివిల్ వివాదాలు తదితర అంశాలను పరస్పర అంగీకారంతో సులభంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.భారత ప్రభుత్వం,న్యాయ సేవల అధికార సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ జాతీయ లోక్ అదాలత్ ప్రజలకు తక్షణ న్యాయం అందించే శాంతియుత పరిష్కార వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా ఇరు పక్షాలు పరస్పర సమ్మతితో సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు పోషిస్తుందన్నారు.

## రాయికల్ మండల సర్పంచుల నూతన కార్యవర్గం ఎన్నిక

రాయికాల్ ప్రభాతవార్త:





నూతనంగా ఎన్నికైన రాయికల్ మండలం సర్పంచుల ఫోరం కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు.రాయికల్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుల మాలోవత్ ప్రసాద్( ధావన్ పెల్లి)ప్రధాన కార్యదర్శిగా తలారి నాగమణి( మైతాపూర్) ఉపాధ్యక్షు లుగా వాకిటి గంగారెడ్డి( ధర్మాజీపేట్), సిరి పురం లక్ష్మి గంగాధర్( అయోధ్య),భారతపు రాజేష్( రాజ నగర్), కోశాధి కారిగా గుమ్మడి సంతోష్( కుమ్మరి పెల్లి),సంయుక్త కార్యదర్శులుగా ఎంబారీ గౌతమి వెంకటేష్( అల్లిపూర్),పరాచ శంకర్( జగన్నాథ్ పూర్), నల్లల స్వామి( ఆలూరు),గౌరవ అధ్యక్షులుగా దిం డిగాల గంగు రామస్వామి( వీరాపూర్), ప్రచార కార్య దర్శిగా నాగుల మానస సాయిరాజ్,కార్యావర్గ సభ్యు లుగా అన్ని గ్రామాల సర్పంచులు ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గుర్రం భావన మహేందర్,ఆకుల అంజగౌడ్,బర్కం జయశ్రీ కృష్ణమూర్తి,కొత్తకొండ రోజా నవీన్, కోటేరాజేందర్,కోడిపెల్లి రాజవ్వ,బనవత్ వనిత రమేష్, లావుడ్య జ్యోతి సంతోష్,కుర్ర మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.




## అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

**నివాళి అర్పించిన అదనపు డీసీపీ అడ్మిన్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్‌లో విధి నిర్వహణలో ఉన్న గోదావరిఖని ఐబి కాలనీ నివాసముండే హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర ప్రసాద్ గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యల వలన ఇబ్బంది పడుతూ శనివారం మరణించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర ప్రసాద్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆత్మకి శాంతి చేకూరాలని వేడుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రాజేంద్ర ప్రసాద్ 1992 బ్యాచ్‌లో పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికై 33 ఏళ్లుగా పోలీసు శాఖలో నిబద్ధతతో, నిజాయితీతో ప్రజా సేవలో అహర్నిశలు శ్రమించారుని, విధిని ధర్మంగా భావించి ప్రజల భద్రత కోసం పనిచేశారని, వారి ఆకస్మిక మరణం పోలీసు శాఖకు, కుటుంబ సభ్యులకు, సహచర సిబ్బందికి పెద్దలోటన్నారు. వారి సేవలను చిరస్థాయిగా స్మరించుకుంటామని, వారి కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక సానుభూతిని తెలియజేశారు. పోలీస్ శాఖ తరుపున అంత్యక్రియల కోసం అందించే రూ.30వేల చెక్‌ను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట పీసీఆర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచ లింగం, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్ర వ్యక్తి మృతి

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన దశరథ్ సోనాజి ఉషారే (50) అనే వ్యక్తి జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో జగిత్యాల వైపు నుండి మెట్పల్లి వైపు వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

## పెన్షనర్ల ఆధ్వర్యంలో పెన్షన్ పక్షోత్సవాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ పెన్షన్ పక్షోత్స వాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం,క్రీడా పోటీలు నిర్వహించారు.అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 17 జాతీయ పెన్షనర్స్ దినోత్స వం సందర్భంగా జనవరి 2 వరకు పక్షోత్స వాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము, ఉపాధ్యక్షులు వెలముల ప్రకాశ్ రావ్,ఎమ్.డి.యాకూబ్,నాయిని సంజీవ్ రావు,కట్ట గంగాధర్,ఎమ్.డి.ఇక్బాల్, బి.రాజేశ్వర్,సయ్యద్ యూసుఫ్, కరుణ, విజయలక్ష్మి, పబ్బా శివానందం,వొజ్జల బుచ్చిరెడ్డి,సొడాల కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కథలాపూర్ ప్రభాతవార్త

శనివారం రోజున సిరికొండ గ్రామంలో మ్యాదారవేణి రామాంజనేయులు ఆధ్వర్యంలో. అభయ హాస్పిటల్ కోరుట్ల వారిచే నిర్వహించిన.వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరం లో



వృద్దులు, వికలాంగులు, మహిళల లకు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శివకృష్ణ వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు అభయ ఆసుపత్రి వారు ఉచితంగా బిపి. షుగర్. ఇతర మందులు అందించారు.వైద్యులు తమ గ్రామానికి వచ్చి వైద్య పరీక్షలు చేయడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు . దీనికి గాను యువకుడు మ్యాదం వేణి రామాంజనేయులు అందించిన సేవలను మెచ్చి సిరికొండ గ్రామ సర్పంచ్ ముదాం రవి, విడిసి చైర్మన్ కందారి కిషన్ రెడ్డి. శాలువాతో సన్మానించారు కాగా ఇలాంటి మరెన్నో సేవలు గ్రామ ప్రజలకు అందించాలని వారు అన్నారుఈ కార్యక్రమంలో దొప్పల జలంధర్, మాజీ సర్పంచ్ గాండ్ల స్వామి,ఆకుల నర్సయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ చుక్క దేవరాజం, ఆర్.ఎం.పి ప్రభురాజ్ కిషోర్, దివ్వి రాజు, ముజీబ్,బుదగుండ్ల పరమేశ్వర్,గాంధారి శ్రీనివాస్,మల్యాల శ్రీనివాస్, దులూరి శ్రీధర్, ముంజ నవీన్,ముంజ వెంకటేష్,నిమ్మ రాజు,గడ్డం శేఖర్,పాలేపు హరీష్,అల్లే రాందాస్,గట్ల మహేష్, దొమ్మటి శ్రీధర్,పుప్పాల శంకర్,కోడిపెల్లి జ్యోతి బాబు,తెడ్డు జగదీష్, శనిగారపు ప్రశాంత్, గ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్నారు

## విద్యార్థులకు ప్రతిభ పోటీలు

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండల గణిత ఫోరం ఆధ్వర్యంలో శనివారం రోజున పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ పోటిని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్



ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదవాలని అలాగే గణితంలో మెలకువలు నేర్చుకొని సులువుగా సమస్యలను సాధిస్తూ గణితంలో రాణించాలని కోరారు. ఈ పోటీలలో కొండాపూర్ గ్రామానికి చెందిన రణజయ్ మొదటి స్థానంలో నిలువగా మిగతా స్థానాలలో ఆద్య, అనన్య, శ్రీనిధిలు నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు భాస్కర్, రాజేశ్, రాజేందర్, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## స్పోర్ట్స్ డ్రెస్సులు అందించిన పూర్వ విద్యార్థులు

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని కల్వకోటకు చెందిన 200708 పూర్వ విద్యార్థులు స్పోర్ట్స్ డ్రెస్సులను అందించారు. పాఠశాల లో చదువు తున్న 100 మంది విద్యార్థులకు సుమారు 50 వేల విలువ గల దుస్తులను అందించి ఔదర్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కటుకం సురేందర్ మాట్లాడుతూ తాము చదుకున్న పాఠశాలకు ఏదో చెయ్యాలన్న సంకల్పం తో సేవ చేసిన పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లోకాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు త్రిలోచన్ రెడ్డి, ఎపీసీ చైర్మెన్ శ్యామల ఉపాధ్యాయులు, సునీల్ కుమార్ సుజాత, ఉస్మాన్ సుధాకర్ లతోపాటు భరత్, రాజేష్, రమేష్, భూమేష్ రవితేజ లతో పాటు పూర్వ విద్యార్థులు అజయ్, హరీష్, మధు, నరేష్, మధు, మహేష్, సునీల్ పాల్గన్నారు.



## అండర్ 17 విభాగంలో తైక్వాండో బ్లాక్ బెల్ట్ సాధించిన కేపీఎస్ విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లో ఈ నెల 12,13, 14 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన తైక్వాండో నేషనల్ పూమ్సే రిఫరీ సెమినార్, డాన్ ప్రమోషన్ టెస్టులో కోరుట్ల పబ్లిక్ స్కూల్ కి చెందిన పోగుల అమిత్యా, చిలివేరి అశ్విక విద్యార్థినిలు పాల్గొని అండర్ 17 విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి తైక్వాండో బ్లాక్ బెల్ట్ ను ప్రముఖ సౌత్ కొరియన్ మాస్టర్ వాన్ యాంగ్ లీ ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ 8త్ డాన్ ఇంటర్నేషనల్ తైక్వాండో డైరెక్టర్ ఎట్ సౌత్ కొరియా ఎంబసీ మెంబర్ చేతుల మీదుగా స్వీకరించారని కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు. ఇంత అండర్ 17 విభాగంలో అత్యంత కష్టసాధ్యమైన తైక్వాండో బ్లాక్ బెల్ట్ను సాధించడం చాలా గొప్ప విషయం అని, విద్యార్థులను చదువుతో పాటుగా గేమ్స్, కల్చరల్ యాక్టివిటీస్, పిల్లలకు శారీరక దృఢత్వం, మానసికంగా ధైర్యాన్ని ఇచ్చే మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ వంటి శిక్షణ లను కూడా మా స్కూల్ ప్రోత్సహిస్తుందన్నారు. తైక్వాండో బ్లాక్ బెల్ట్ సాధించిన ప్లేయర్స్ అమిత్యా, అశ్విక లను వారి కెపిఎస్ తైక్వాండో కోచ్ మాస్టర్ తైక్వాండో క్లబ్ ఫౌండర్ నావనంది రమేష్, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీహరి, స్కూలు అధ్యాపక బృందం అభినందించారు.



## భీమారం నూతన సర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం

భీమారం, ప్రభాతవార్త :

భీమారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కాపు సంఘ సభ్యులు సర్పంచ్, వార్డు సభ్యులను శ్రీ చైతన్య కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధిలో నూతన పాలకవర్గం చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షి స్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.భీమారం గ్రామ నూతన సర్పంచ్ చెక్కపల్లి స్వాతిసంజీవ్తో పాటు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు పల్లికొండ సాయి, ఏలేటి లక్షి ్మ, చెక్కపల్లి పుష్పలత లను సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల కల్పనకు నూతన పాలకవర్గం నిరంతరం కృషి చేయాలని కోరారు. ప్రజా



ప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు బద్దం రాఘవరెడ్డి, పుప్పాల బుచ్చిరెడ్డి, చెక్కపల్లి శ్రీనివాస్, కనుక ఉషన్న, లైసెట్టి సురేష్, చెక్కపల్లి రఘు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.




## మండల స్థాయి గణిత పోటీల్లో మన్నెగూడెం విద్యార్థిని ప్రభంజనం జిల్లా స్థాయికి 'హర్షిత' ఎంపి

భీమారం, ప్రభాతవార్త :

ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని భీమారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో మన్నెగూడెం విద్యార్థిని సత్తా చాటింది.



జెడ్పీహెచ్ఎస్ మన్నెగూడెం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బెక్కం హర్షిత ఈ పోటీల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకొని జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించింది. హర్షిత సాధించిన ఈ అద్భుత విజయానికి గాను భీమారం మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆమెను అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు గణితంపై పట్టు సాధించి ఇలాంటి విజయాలు సాధించడం గర్వకారణమని కొనియాడారు. విద్యార్థిని విజయంలో కీలక పాత్ర పోషించిన పాఠశాల గణిత ఉపాధ్యాయులు గుర్రాల హరికృష్ణను ఎంఈఓ ప్రశంసించారు. ఉపాధ్యాయుల నిరంతర ప్రోత్సాహం, హర్షిత పట్టుదలే ఈ విజయానికి కారణమని సహచర ఉపాధ్యాయ బృందం పేర్కొంది. రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో కూడా హర్షిత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో 5వ తెలంగాణ సెమినార్ హాజరైన జిల్లా న్యాయవాదులు

కోరుట్ల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం కొత్తగూడెం క్లబ్ ఎన్ కె నగర్ నవభారత్ హాల్ లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఐదవ తెలంగాణ స్టేట్ కన్వెన్షన్ లో శనివారం జరుగుతున్న సెమినార్ కు జగిత్యాల జిల్లా న్యాయవాదులు హాజరయ్యారు. ఈ సెమినార్లో అందరికీ న్యాయం అందించాలనే సంకల్పంతో న్యాయ వ్యవస్థపై న్యాయమూర్తులు పరిపూర్ణ అవగాహన కల్పించారు. సెమినార్ కు వెళ్లిన వారిలో న్యాయవాదులు బొడ్డు నరేష్, మగ్గిడి నరసయ్య, మరిపెల్లి గంగాధర్, రామకృష్ణ, తుల రాజేందర్, రాజారాంలతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా 'పోషణ ఆహారోత్సవం..

### పోషకాహారంతోనే పిల్లల ఉజ్వల భవిష్యత్తు

### ఆరోగ్యవంతమైన తరానికి బాటలు..

భీమారం, ప్రభాతవార్త:

పిల్లల్లో పోషకాహార లోపాన్ని పూర్తిగా నిర్మూలించి, ఆరోగ్యవంతమైన తరాన్ని తయారు చేయడమే లక్ష ్యంగా భీమారం మండలం మన్నెగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 'పోషణ ఆహారోత్సవం'తో పాటు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో ఉత్సాహంగా సాగింది. స్థానికంగ లభించే తక్కువ ఖర్చుతో కూడిన పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాల ద్వారా పిల్లలకు సమతుల ఆహారం ఎలా అందించవచ్చో ఉపాధ్యాయులు ప్రాక్టికల్‌గా వివరించారు. పోషకాహార ప్రదర్శనలతో పాటు ఆరోగ్యానికి అవసరమైన ఆహార అలవాట్లపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ"మన చుట్టుపక్కల సులభంగా లభించే చిరుధాన్యాలు, ఆకుకూరలు పిల్లల రోజువారీ ఆహారంలో భాగం చేస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పోషణ ఆహారోత్సవం ద్వారా ఆరోగ్యవంతమైన భావి తరానికి బలమైన పునాది వేయాలన్నదే మా ప్రధాన లక్ష ్యం" అని తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా విద్యార్థుల అభ్యసన స్థాయిలను అంచనా వేసే లక్ష ్యంతో కేంద్ర ప్రభుత్వం వచ్చే ఫిబ్రవరి నెలలో 'నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ను నిర్వహించనుందని, ఈ సర్వేలో 3, 6, 9వ తరగతుల విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించనున్నారన్నారు. భాషా నైపుణ్యం, గణిత సామర్థ్యాలపై ప్రధానంగా పరీక్ష ఉంటుందని విద్యార్థులు సమయపాలనతో పాటు ఖచ్చితత్వాన్ని మెరుగుపర్చుకునేలా తల్లిదండ్రులు సహకరించాలని, పాఠశాలలో ముందస్తు శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జోగాపూర్ పాలకవర్గాన్ని సన్మానించిన ప్రభుత్వ విప్

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా గంట మల్లేశం వార్డు సభ్యులుగా గదరాశి రాజు, నారాయణ గౌడ్, మంగవ్వ తదితరులు ఎన్నిక కాగా పాలకవర్గాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం శాలువలతో సన్మానించారు, గ్రామ సర్పంచ్ స్థానం చేజారినప్పటికీ మెజార్టీ వార్డు స్థానాలు, ఉపసర్పంచి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది, ఎన్నికల్లో ఓటమి చెందిన సర్పంచ్ అభ్యర్థి నాగం గణేష్ కు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ మాజీ సర్పంచ్ నాగం రాజ మల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమర బండ సాయి నాయకులు గాజుల శ్రావణ్, ఎండి గౌస్, శంకర్, ఎల్లయ్య, పవన్ గౌడ్, మారుపాక రాజేశం, మహమూద్, నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

## హత్య యత్నం కేసులో నిందితునికి శిక్ష

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన అల్లముల మదునయ్య హత్య యత్నం కేసులో 10 నెలల సాధారణ శిక్షతోపాటు వెయ్యి జరిమానా పెద్దపల్లి జిల్లా కోర్టు జడ్జి సునీత శిక్ష విధించినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఎస్సై చెప్పిన వివరాల ప్రకారం ఈ సంవత్సరం ఫిబ్రవరి 3న కాల్వ శ్రీరాంపూర్ కు చెందిన మర్రి కుమార్ వైన్స్ లో మద్యం సేవిస్తూ ఉండగా పాత గొడవలు మనసులో పెట్టుకొని మదునయ్య మర్రి కుమార్ వద్దకు వచ్చి ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టి చంపాలని ఉద్దేశంతో స్క్రూ డ్రైవర్ తో గాయం చేయడంతో పాటు బీర్ సీసా పగలకొట్టి చంపే ప్రయత్నం చేశాడు. గాయాల పాలైన మర్రి కుమార్ మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించి చికిత్స జరిపించారు. ఈ విషయంపై మర్రి కుమార్ మేనల్లుడు ఒజ్జె శివ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ విషయంపై ఎస్ఐ వెంకటేష్ కేసు నమోదు చేసి అరెస్టు చేసి అల్లం మధునయ్యను రిమాండ్ కు తరలించారు. విచారణ అనంతరం జిల్లా కోర్టు 10 నెలల సాధారణ కారాగార శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా అల్లం మదునయ్యకు విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

## రామగుండంలో మరో భారీ ఓపెన్‌కాస్ట్‌కు డీపీఆర్

**21 మిలియన్ టన్నుల బొగ్గు లక్ష్యం**

**40 ఏళ్ల భద్రమైన సరఫరాపై సింగరేణి ఫోకస్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి బొగ్గు గనుల సంస్థ రామగుండం ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. రామగిరి, కమాన్పూర్ మండలాల పరిధిలోని గ్రామాల సమీపంలో కొత్త ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌కు డీపీఆర్ ను సిద్ధం చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రాజెక్టు ద్వారా దీర్ఘకాలికంగా బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 4,326 హెక్టార్లలో విస్తరామగిరి మండలంలోని పన్నూరు, నాగేపల్లి, లద్నాపూర్, రత్నాపూర్, బుధవారపేట రామాయపల్లి, అలాగే కమాన్పూర్ మండలంలోని జూలపల్లి, ములకలపల్లి, పకీర్‌పల్లి గ్రామాల సమీపంలో ఈ ఓపెన్‌కాస్ట్‌ను ప్రతిపాదించారు. మొత్తం 4,326 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు అమలుకానుండగా, దీని ద్వారా సుమారు 21 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**40 ఏళ్ల భద్రమైన బొగ్గు సరఫరా**

ఈ ప్రాజెక్టు అమలైతే, రాబోయే 40 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తికి అంతరాయం లేకుండా సింగరేణి ముందుకెళ్లే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా రామగుండం ప్రాంతంలో ప్రతిపాదిత తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టులకు అవసరమైన బొగ్గు సరఫరా ఈ ఓపెన్‌కాస్ట్ ద్వారా సుస్థిరంగా అందించవచ్చని పేర్కొంటున్నారు.

**ఓ సి 3విస్తరణకు తోడ్పాటు**

ఇప్పటికే రామగుండం ఓపెన్‌కాస్ట్-3 లో విస్తరణ-II పనులు జోరుగా సాగుతున్న నేపథ్యంలో, ఈ కొత్త ప్రతిపాదిత ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు మరింత బలాన్ని చేకూర్చనుంది. వీటి3 ద్వారా ఉత్పత్తి పెరుగుతుండగా, తాజా డీపీఆర్‌తో రామగుండం ప్రాంతం సింగరేణికి దీర్ఘకాలిక బొగ్గు హబ్‌గా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు

## ముదిరాజు సర్పంచులు.. వార్డు సభ్యులకు సన్మానం

ప్రభాత వార్త కోనరావుపేట:



స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచ్,వార్డు సభ్యులను తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఉద్యోగుల విభాగం ఆధ్వర్యంలో ఘన సన్మానం. మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచ్,వార్డు మెంబర్స్ గా విజయం సాధించిన ముదిరాజ్ కుల అభ్యర్థులను తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఉద్యోగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు కర్నాల అనిల్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగాసత్కరించారు.సర్పంచ్ గా ఎన్నికైన వారిలో మన్నూరి కాశీరామ్ కోనరావుపేట అంబటి చైతన్య శివంగలపల్లె వంకాయల గౌతమి కొండాపూర్ బోయిని దేవరాజుమల్కాపేట జిన్నా అనూష పల్లిమక్త మానుక సత్యం ఉప సర్పంచ్ నిమ్మపల్లి జెట్టి హన్మండ్లు, చీకటి మధు,చింతల పరశురాము రేగుల పద్మ, అర్జున్,నరేష్ రాజు లను సన్మానించారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు పండుగ స్వామి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కిసారి శ్రీనివాస్,జిల్లా ముదిరాజు సంఘం ప్రధాన కార్యదర్శి నరుగు నరేష్ వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు,మహిళలు,పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం**

రుద్రంగి ప్రభాత వార్త:



విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తూ విద్యుత్ సమస్యల పరిష్కరానికి కృషి చేస్తున్నామని సెస్ డైరెక్టర్ ఆకుగంగారాం అన్నారు. రైతు పొలం బాట కార్యక్రమంలో భాగంగా శనివారం రుద్రంగి మండల కేంద్రంలో విద్యుత్ వినియోగం, సమస్యలపై సెస్ డైరెక్టర్ ఆకుగంగారాం, సెస్ ఏడీఈ గంగాధర్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లూజె లన్ ఇబ్బందులు, అదనపు విద్యుత్ స్తంభాఏర్పాటుకు రైతు పొలం బాట కార్యక్రమం ఎంతగానో దోహదపడు తుందన్నారు. విద్యుత్ మోటర్లకు కెపాసిటర్లను అమర్చుకోవడంతో నాణ్యమైన విద్యుత్అందుతుందన్నారు. వర్షాకాలంలో విద్యుత్ మోటర్లను తడి చేతులతో ముట్టవద్దని, ఫ్యూజ్ వైర్ పోయినప్పుడు సెస్ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు.విద్యుత్తు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ ఎఈ కుమారస్వామి, నాయకులతోపాటు రైతులు, సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెలవులలో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సిసియల్ మంజూరు వినతి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్ వినతిపత్రం**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కలెక్టరేట్ సమీకృత భవనంలో టి ఎస్ యుటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్ ను పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించినందుకు అభినందనలు తెలియ జేశారు. రెండవ శనివారం, ఆదివారం సెలవులలో విధులు నిర్వహిం చిన ఉపాధ్యాయులకు సిసియల్ మంజూరు చేయాలనీ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు డా. టి. శ్రీనివాస్, కార్యదర్శులు శ్రీధర్, బల్ల సత్యనారాయణ, నరేష్, రవి కుమార్, నాగరాజు, తిరుపతి,జయంత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచుకు ఘనంగా సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త



మండలంలోని చిన్న బొంకూర్ గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన అబ్బోజు కవిత చారి గెలుపొందడంతో యూత్ కాంగ్రెస్ నాయకుడు గజబింకార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అబ్బోజు కవిత చారి మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు గ్రామ అభివృద్ధికి నిరంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్ల సత్యం, వెనగంటి రాజమౌళి, వేల్పుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

ముత్తారం, ప్రభాతవార్త:



నేషనల్ మ్యాథమెటిక్స్ డేను పురస్కరించుకొని ముత్తారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో ముత్తారం కేజీబీవీ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. వై.అక్షిత మొదటి బహుమతి, పి.రేష్మ రెండో బహుమతి, ఏ.చందన మూడో బహుమతి సాధించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జి.స్వప్న శనివారం విద్యార్థులను అభినందించారు.

## కోనరావుపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడుగా నాగరాజు

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల సర్పంచుల ఫోరమ్ కన్వీనర్‌గా కుంటెల్లి నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా అజ్మీరా జయరాం(బిజెపి) ,ప్రధాన కార్యదర్శి గా గుండ వెంకటేష్ గౌడ్(బిఆర్ఎస్) ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గ్రామాల అభివృద్ధి, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఫోరమ్ను బలోపేతం చేస్తూ ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. సర్పంచుల హక్కుల సాధనకు సమిష్టి పోరాటం కొనసాగిస్తామని నూతన కన్వీనర్ కుంటెల్లి నాగరాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య, బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ, మాజీ ప్యాక్స్ వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉద్యోగ ఉపాధ్యాయ, జర్నలిస్ట్ కుటుంబాలకు వైద్య సేవలు అందించే వెల్ నెస్ హెల్త్ సెంటర్‌ను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ కి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుంభాల శ్రీనివాసరెడ్డి వినతి పత్రం అందజేశారు. జనరల్ సర్జరీ కార్డియాలజీ నెఫ్రాలజీ పీడియాట్రిక్స్ న్యూరాలజీ డెర్మటాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను వెల్ నెస్ సెంటర్ లో అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో క్రీడోత్సవంలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ ఇల్లందుల శ్రీనివాస్ క్రీడా కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ… పది రకాల క్రీడా పోటీలు ఉన్నాయని వాటిలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారని అన్నారు. మానసిక పరివ కృత బావో ద్వేగా స్థిరత్వం పై క్రీడల వల్లే సాధ్యం విద్యార్థినీ విద్యార్థులు చదువులో మానసిక ఒత్తిడి సమస్యను జయించాలంటే అది కేవలం క్రీడలతోటే సాధ్యం అవుతుందని యువతి యువకులు నిరంతరం క్రీడలపై దృష్టి సారించాలని క్రీడల వలన స్నేహభావం ఏర్పడుతుందని గెలుపు ఓటములతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తల్లిదండ్రులు తమ పిల్లల్ని పోటీ వాతావరణం లో పరీక్షల్లో మార్కులని ప్రతిభకు కొలమానంగా భావించడం తమ పిల్లల్ని ఇతరులతో పోల్చుకోవడం



వలన పలు కారణాలతో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని చిన్న చిన్న సమస్యలకు ఎదురుకోలేక పోతున్నారని ఇప్పటికైనా తల్లిదండ్రులు చదువుతోపాటు ఆటలపై ఆసక్తి పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట కుమార్ వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చదరంగం ఆటతో ఏకాగ్రత అలవడుతుంది

**-విద్యార్థులకు చెస్ బోర్డ్ల పంపిణీ**

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:





విద్యార్థుల మనోవికాసానికి,ఏకాగ్రత,క్రమశిక్షణ కు చదరంగం(చెస్) ఆట దోహదపడుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.చెస్ నెట్వర్క్ ఫౌండేషన్,గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ ఆధ్వర్యంలో మెట్పల్లి మండలం లోని వెల్లుల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలలోవిద్యార్థులకు శనివారం ఉచిత చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమంఎమ్మెల్యే సంజయ్ చేతుల మీదుగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు సెల్ఫోన్కు బానిసలు కాకుండా,చెస్ ఆట ద్వారా మానసిక వికాసం,ఏకాగ్రత, క్రమశిక్షణ, విశ్లేషణాత్మక ఆలోచనశక్తి పెంపొందించు కోవాలని తెలిపారు.చెస్ ఆట విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అద్భుతమైన మేధోక్రీడ అని పేర్కొన్నారు.చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ సహకారంతోకోరుట్ల నియోజకవర్గంలో ప్రతి 15 మంది విద్యార్థులకు ఒక చెస్ బోర్డు అందే విధంగాప్రణాళికాబద్ధంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని,అందులో భాగంగా ఈరోజు చెస్ బోర్డుల పంపిణీ పూర్తిచేశామని ఎమ్మెల్యే తెలిపారు.ఈకార్యక్రమానికి ముందుకు వచ్చి సహకారం అందించిచెస్ నెట్వర్క్ ఫౌండర్ సుధీర్ కోదాటి,రవి మయిరెడ్డి,చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ సభ్యులందరికీఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు,గ్రామాల్లోని యువతీ-యువకులు చెస్ ద్వారామానసిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం,నిర్ణయాత్మక సామర్థ్యం పెంపొందించుకునే లాభవిష్యత్తులో కూడా చెస్ బోర్డులు మరింతగా అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కోరుట్ల నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో విద్య,క్రీడలు, యువత అభివృద్ధిని కేంద్రంగా చేసుకుని ఇలాంటి మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామనికోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో గ్రేటర్ అట్లాంట ప్రతినిధులు కిరణ్, జయవీరు,నవీన్, మాజీ ఎంపిపి మారు సాయి రెడ్డి,ఎంఈవో మేకల చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ జి.లలితపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు

**కమాన్‌పూర్ ఎంపీడీవోగా**

**పని చేస్తున్న సమయంలో అవకతవకలు**

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం ఎంపిడిఓ, ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అథారిటీ లో ఏపీడీ గా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న జి.లలిత ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా గతంలో పనిచేసిన ఎం.తిరుపతి అవినీతి కారణంగా సర్వీస్ నుంచి తొలగించడం జరిగింది. ఎం.తిరుపతి విచారణ సమయంలో అప్పటి కమాన్ పూర్ ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన జి.లలితకు అవినీతి డబ్బులు వాటా పంపినట్లు మాజీ పంచాయతీ కార్యదర్శి ఎం.తిరుపతి వాంగ్మూలం, ఫోన్ పే స్క్రీన్ షాట్స్ సమర్పించారని కలెక్టర్ పేర్కొన్నారు. పిడి హౌసింగ్ జే. రాజేశ్వర్ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించి రిపోర్ట్ అందించాల్సిందిగా ఆదేశించడం జరిగిందని, ఎం.తిరుపతి వాంగ్మూలం సంబంధించి జి.లలిత ఎంపీడీవోపై చేసిన ఆరోపణలకు ఆధారాలు లభించాయని, పీడీ హౌసింగ్ చేపట్టిన విచారణకు ఎంపీడీవో జి లలిత నుంచి సహకారం లభించ లేదని రిపోర్ట్ సమర్పించినట్లు కలెక్టర్ తెలిపారు. పిడి హౌసింగ్ అందించిన రిపోర్ట్ అందుబాటులో ఉన్న సాక్షాల పరిశీలన మేరకు ముత్తారం ఎంపిడిఓ, ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అథారిటీ లో ఏపీడీ గా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న జి.లలితను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి, సస్పెన్షన్ సమయంలో హెడ్ క్వార్టర్ వదిలి వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## హరిహర పుత్ర అయ్యప్ప సేవా సమితి పడిపూజ

వరంగల్ సిటీ డిసెంబర్ 20 ప్రభాతవార్త

నగరంలోని శివనగర్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ( రామాలయంలో) హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 22 సోమవారం ఉదయం మహా పడిపూజ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు బత్తిని సతీష్ కుమార్ గురు స్వామి, బత్తుల సత్యం తెలిపారు. శనివారం హరిహరపుత్ర సేవా సమితి మహా పడిపూజ పోస్టర్ ను 34 డివిజన్ శివనగర్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహా పడిపూజ అన్నప్రసాద వితరణ నిర్వహించడం అభినందనీయమని అన్నారు.




# మంత్రిని కలిసిన మెట్‌పల్లి మైనార్టీ నేతలు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :



రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామిని శనివారం మెట్ పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర నాయకులు జనత బీడీ కంపెనీ అధినేత ఎండి సోహెల్, ఎండి తలహా, షేక్ మహ్మద్ లు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి తో కలిసి జూబ్లీహిల్స్ లో ప్రచారంలో పాల్గొన్నారు. కాగా నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన మంత్రికి మైనార్టీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

# అయ్యప్ప స్వామి రక్తదానం

**అత్యవసర సమయంలో రక్తదానం చేసిన అన్నం నాగరాజ్ స్వామి**

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



పట్టణంలోని శ్రీ సాయి సంజీవని హాస్పిటల్లో చికిత్స పొందుతున్న లక్ష్మీ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అవగా శనివారం పేషెంట్ కుటుంబ సభ్యులు దోనర్ కోసం వెతుకుతూ పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి ద్యావనపల్లి గణేష్ స్వామి మరియు రక్తదాతల అనుసంధానకర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ స్వామి ని సంప్రదించగా పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సామాజిక సేవకుడు అన్నం నాగరాజ్ స్వామికి సమాచారం తెలుపగ నాగరాజ్ స్వామి అయ్యప్ప మాలలో ఉండి కూడా వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో రక్తదానం చేసిన అన్నం నాగరాజ్ స్వామి ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం, ప్రచార కార్యదర్శి ద్యావనపల్లి గణేష్, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు, స్వాములు, స్నేహితులు అభినందించారు.

# సమీకృత వసతిగృహం సందర్శన

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని షెడ్యూల్ కులాల సమీకృత వసతి గృహాన్ని జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యామ్ సందర్శించారు విద్యార్థులతో మాట్లాడి వసతులను పరిశీలించారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, బీసీ ఎస్టీ విద్యార్థులకు భోజన చార్జీలను పెంపు చేశారని వివరించారు ప్రభుత్వం అందించే సదుపాయాలను వసతి గృహ విద్యార్థులు వినియోగించుకొని ఉన్నతులుగా ఎదగాలని సూచించారు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలలను నెరవేర్చాలని కోరారు విద్యార్థి దశ నుండే ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే జి రామ్ జి బిల్లును ఉపసంహరించుకోవాలి

**మహాత్మా గాంధీని అవమానపరచడమే బిజెపి లక్ష్యం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముశం రమేష్**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్లో జి రామ్ జి ఉపాధి హామీ బిల్లును ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముశం రమేష్ డిమాండ్ చేశారు. సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా లో బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముషం రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో జి రాం జీ పేరుతో బిల్లును తీసుకురావడం జరిగిందని అన్నారు. దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. పాత బిల్లుకు సంబంధించి మహాత్మా గాంధీ పేరు మాత్రమే మారుస్తున్నామని ఇది మెరుగైనటువంటి బిల్లు అని 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని అన్నారు. మహాత్మా గాంధీని అవమానపరిచే ఈ ఆలోచన తుది రూపం జి.రామ్. జి బిల్లు ఇచ్చిందని అన్నారు. జి.రామ్.జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా మార్పు చేశారని వారు విమర్శించారు. యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం వామపక్ష పార్టీలు తీసుకువచ్చాయని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చే చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని వారు అన్నారు. తక్షణమే జి.రామ్.జి ఉపాధి బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ , జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ , శ్రీరాముల రమేష్ చంద్ర , సిపిఎం సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజమల్లు , సిపిఎం నాయకులు నక్క దేవదాస్ , ఎలిగేటి శ్రీనివాస్ , బింగి సంపత్ , స్వర్గం శేఖర్ , సూరం వీరేశం తదితరులు పాల్గొన్నారు .




# విద్యార్థులు పోషక ఆహారాన్ని తీసుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి మంచి ఆహారపు అలవాట్లను కలిగి ఉండాలని నూతన సర్పంచ్ నాయిని నవీన్ సూచించారు. మండలములోని వెల్జీ పూర్ ప్రభుత్వం పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు స్వామి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు స్వయానా తయారు చేసిన తిను బండారాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యరోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బి శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, అధికారులతో అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహిస్తాం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ ఇతర పోటీలు చేపడుతామని పేర్కొన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చిస్తామని వివరించారు. నేషనల్ హై వే, ఆర్అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, బ్లాక్ స్పాట్లు గుర్తిస్తామని, వాటి పరిష్కారానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, పీఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, ఆర్అండ్ బీ డీఈ శాంతయ్య, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, విద్య శాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ఉపాధ్యాయుల పాట్లు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ప్రతిరోజూ కళాశాలకు హాజరయ్యేలా ప్రోత్సహించేందుకు ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం శనివారం ప్రత్యేక చైతన్య కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థుల హాజరును పెంచే దిశగా అవగాహన కార్యక్రమం చేపట్టి, పరిసర గ్రామాల్లో విద్యార్థుల ఇంటింటి బాట పట్టారు. ప్రిన్సిపల్ దేవరాజం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలోతల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం అన్నారు. పిల్లలు ప్రతిరోజూ కళాశాలకు హాజరైతేనే వారు మంచి ఫలితాలను సాధించగలరని సూచించారు. అందుకే మేము స్వయంగా గ్రామాలకు వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరుస్తున్నామనితెలిపారు. ఈ కార్యక్రమంలోకళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు క్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

రైతన్న సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి వద్ద అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి కాలువల ద్వారా నీరందించేందుకు ఎస్సారెస్పీ అధికారులతో కలిసి గేట్లను ఎత్తి నీటి విడుదల చేశారు. అలాగే కందికట్కూర్ వల్లంపట్ల గ్రామాల మధ్యగల మధ్య మానేరు జలాశయం గేట్లను ఎత్తేసి నీటిని కాలువలకు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల సాగులో ఉన్న15వేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందన్నారు. అలాగే మిడ్ మానేరు నుంచి100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల ఆ మండలాల రైతులకు మేలు జరుగుతుందన్నారు. ముందుగానే నీరు విడుదల చేయడం వల్ల రైతులు వరినాట్లు వేసుకున్న రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. మధ్య మానేరు నుంచి విడుదలైన నీరు గన్నేరువరం, ఇల్లంతకుంట మండలాల మీదుగా గౌరవెల్లి వరకు వెళుతుందని ఆయన తెలిపారు. ఇప్పుడున్న ఆయకట్టు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు. రాబోయే రోజుల్లో అంతగిరి(అన్నపూర్ణ ప్రాజెక్ట్ )ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపర్చాలనే ఈ ప్రాంత వాసుల కోరికను నెరవేర్చే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. అందులో భాగంగా ప్రభుత్వం దృష్టికి, ముఖ్యంగా పర్యాటకశాఖా మంత్రి జూపెల్లి కృష్ణారావు దృష్టికి తీసుకు వెళతానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఎస్ఈ, ఈఈ, డీఈలతో పాటు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, నవీన్, గూడ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు బిజెపి నాయకుల సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం సన్మానించారు. వెంకట్రావుపల్లి ఉపసర్పంచ్ గా ఎన్నికైన అనగోని అవినాష్, వంతడుపుల 5 వ వార్డు సభ్యుడు నాయిని శ్రీనివాస్ లను బిజెపి మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తిని సాయి గౌడ్, సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్, మేకల మల్లేశం మండల నాయకులు పినికాసి అనిల్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జయప్రదం చేయాలి

**రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి**

**రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల పై రాష్ట్ర రవాణా శాఖ ఆద్వర్యంలో రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సి.ఎస్ రామకృష్ణ రావు, స్పెషల్ సి.ఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు. శనివారం జగిత్యాల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జయప్రదం చేయాలని రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు విధిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఏటా చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు.ఈ మేరకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు రవాణాశాఖ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ చాలా మంది పాటించడంలేదన్నారు. ద్విచక్రవాహనం నడిపేటపుడు హెల్మెట్, కారు నడిపేటపుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ప్రయాణ సమయంలో చేసే చిన్న పొరపాటు వల్ల మీతోపాటు ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. అందువల్ల తాము రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల క్యాలెండర్ రూపొందించాలని తెలిపారు. నెలకు ఒక్కసారి వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించాలని ఇట్టి కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఆర్టిసి, ఎడ్యుకేషన్, పోలీస్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్, లతో పాటు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి రోడ్డు ప్రమాదలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు తద్వారా భవిష్యత్తులో వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కొరకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి వాలంటీర్లను నియమించాలని తెలిపారు. జిల్లాలో ప్రతి గ్రామంలో యాక్షన్ ప్లాన్ తో ఐఎఎస్ ఐపీఎస్ , జిల్లా అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాల్లో ప్రతి నెల రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి నివేదికలు ఉన్నత అధికారులకు అందించాలని సూచించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూదేశంలో ప్రతి యేట వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని తెలిపారు. ప్రతిరోజు 20 మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఆస్థి నష్టం, ప్రాణ నష్టాలను నివారించాలంటే ప్రజలకు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని తెలిపారు. కేంద్ర ప్రభత్వం ప్రమాదంలో మృతి చెందిన వారికి 1,50,000/ రూపాయలు 8 రోజుల్లోగా అందిస్తుందని, ప్రమాదంలో ఉన్నవారిని ఆసుపత్రి లో చేర్పించినట్లైతే 25000/ రూపాయలు అందిస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదలకు గల కారణాలను గుర్తించాలని సూచించారు. డ్రైవర్లకు తగిన విశ్రాంతిని ఇవ్వాలని తద్వారా ప్రమాదాలను కొంతమేరకు నివారించవచ్చని తెలిపారు. నేషనల్ హైవే ల పక్కన ఉండే గ్రామాల ప్రజలు రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తగా దాటాలని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూరహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.స్కూల్ మరియు కాలేజ్ విద్యార్థులకు రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పోటీలు నిర్వహించాలని సూచించారు. రహదారులపై సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జనవరి 2026 చేపట్టనున్న రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహణకు శాఖల వారిగా కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు.

# ఈనెల 23న ఆర్బీఐ మీ డబ్బు మీ హక్కు ప్రత్యేక శిబిరం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ మరియు ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వివిధ బ్యాంకుల్లో మరియు ఎల్ఐసి తదితర భీమా సంస్థల్లో క్లైమ్ చేయకుండా ఉన్న డిపాజిట్లు, భీమా మొత్తాలు మన జిల్లాకు సంబంధించి 36 కోట్ల రూపాయలు ఉన్నట్లుగా ఆర్బీఐ నివేదిక తెలిపిందని, వాటిని తిరిగి పొందేందుకై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో "మీ డబ్బు మీ హక్కు" అన్న నినాదంతో ఈనెల 23 వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 23 వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా పరిధిలోని వివిధ బ్యాంకులు, ఎల్ఐసి తదితర భీమా సంస్థల స్టాల్స్ ఏర్పాటు చేసి క్లైమ్ చేయని డిపాజిట్లు, భీమా మొత్తాలపై పూర్తి సమాచారం అందిస్తామని తమకు లేదా కుటుంబ సభ్యులకు సంబంధించిన క్లైమ్ చేయని ఖాతాలు ఉన్నాయా అనే విషయాన్ని తెలుసుకునే అవకాశం ఉందని క్లైమ్ విధానం, అవసరమైన పత్రాలు, దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పదేళ్లకు పైబడి బ్యాంకుల్లో క్లైమ్ చేసుకోకుండా ఉన్న నిల్వ వివరాలు ఆర్బీఐ ఉద్గం వెబ్సైట్ లో పొందవచ్చని ఆయన అన్నారు. కావున జిల్లా లోని ప్రజలు తమ గుర్తింపు పత్రాలు, ఖాతా వివరాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# స్థానికంలో చేయి పట్టు తప్పినట్టేనా?

**మండలం లో తగ్గని బీఆర్ఎస్ పార్టీ జోరు**

**చిగురుమామిడి, ప్రభాత వార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కెల్ల చిగురుమామిడి మండలం ప్రతిసారి రికార్డుల్లో కెక్కడం సర్వసాధారణం. మొన్నటి స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ జోరు నేటికీ ఏమాత్రం కూడా తగ్గలేదు అనడానికి 8 స్థానాలు గెలుచుకోవడమే ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. మండలంలో మొత్తంగా 17 గ్రామాలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా కాంగ్రెస్, టిఆర్ఎస్ రెండు పార్టీలు మాత్రమే అన్ని గ్రామాలలో అభ్యర్థులను పోటీలో నిలిపాయి. ఇతర పార్టీలు కేవలం రెండు మూడు నాలుగు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను నిలబెట్టుకోగలిగారు. అది కూడా కేవలం తాత్కాలికంగా అభ్యర్థులను కొత్తగా పార్టీలో చేర్చి వారికి టికెట్ ఇవ్వడం వలన పరాభవం పాలయ్యారని, ఎన్నికలకు ముందు పార్టీలో లేనటువంటి వ్యక్తులను కొత్తగా ఎన్నికల టైం రాగానే వారిని పార్టీలో చేర్చుకొని టికెట్ ఇవ్వడం జరిగిందని, అప్పటివరకు ఉన్న పార్టీ నాయకులు సీనియర్లకు ఏమాత్రం గుర్తింపునివ్వటం లేదని గుసగుసలు కూడా స్పష్టంగా వినిపిస్తున్నాయి. టిఆర్ఎస్ పార్టీ 8 స్థానాలు గెలుచుకోవడానికి కేవలం పార్టీ కార్యకర్తల్లో ఉన్నటువంటి అభిమానం మాత్రమే అని వినిపిస్తున్న వాదన. ప్రస్తుతం చిగురుమామిడి మండలంలో టిఆర్ఎస్ పార్టీ నాయకుల చేతిలో కంటే కార్యకర్తలు, టిఆర్ఎస్ అభిమానుల చేతుల్లోనే పార్టీ భద్రంగా ఉన్నదనేది మొన్నటి స్థానిక సంస్థల ఫలితాలు చూస్తే అర్థమవుతుంది. నియోజకవర్గంలోని ఇతర మండలాలతో చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ స్థానిక ఫలితాలను చూస్తే ఖంగు తినాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ అభిమానులు అంటున్న మాట. మండలంలోని 17 గ్రామాల్లో కనీసం 10 గ్రామాలు కూడా గెలవలేని పరిస్థితికి తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు ? అంటే ఒకే ఒక్క నాయకుడు అని కాంగ్రెస్ పార్టీలో బహిరంగ చర్చలు నడుస్తున్నాయి. ఆ నాయకుడి తీరే ఇందుకు కారణం అని ఒక వర్గం వారి వాదన. అంబేద్కర్ జయంతి రోజు చిగురుమామిడి మండల కేంద్రంలో చెప్పులతో బలాబలాలు చూపించుకున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రవర్తన తీరు, పద్ధతే ఇందుకు కారణంగా తెలుస్తుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులే బహిరంగంగా ఆరోపిస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆశించిన ఫలితాలు రాకపోవడం వెనుక కారణం, కారకులు ఎవరనే మల్ల గుల్లలు కూడా వినిపిస్తున్నాయి. మండలంలో దాదాపు పార్టీలు ఒక్క అభ్యర్థికే ప్రాధాన్యత ఇవ్వకుండా, మీ ఇష్టం గెలిచి రండనే అధిష్టాన నిరక్ష్య మాటపై ఓటమిపాలైన అభ్యర్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో పార్టీలో ఇద్దరు లేదా ముగ్గురు అభ్యర్థులు బరిలో నిల్చుంటే ఎన్ని కష్టాలు పడవలసి వచ్చిందో అని నిట్టూరుస్తున్నారు. ఇప్పటికైనా మండలంలోని అన్ని పార్టీలు పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులను కార్యకర్తలను గుర్తించాలనేది వారి వాదన. జోడు పదవులు ఇస్తే పార్టీ లో వ్యతిరేకత భావనలు నాయకుల మీద కాదు పార్టీల మీద కూడా ప్రభావం చూపుతాయనేది నిజం వాస్తవం.

# జగిత్యాల వార్త



## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో కాంస్య పథకం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మున్నపేట గ్రామానికి చెందిన జూనియర్ బాక్సింగ్ క్రీడాకారుడు పాదం హర్షిత్ పటేల్ కాంస్య పతకం సాధించాడు.ఈ నెల 1819 తేదీలలో హన్మకొండ లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి పాల్గొని కాంస్య పథకం గెలిచి జగిత్యాల జిల్లా కి వన్నె తెచ్చారు. గెలుపొందిన క్రీడాకారున్ని జగిత్యాల , రవికుమార్ ,సెక్రటరీ చక్రధర్ జగిత్యాల బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పాదం మహేందర్ సెక్రటరీ గువ్వ శ్రీనివాస్ ,రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి , శ్రీరాం తదితరులు అభినందించారు.

## ఫ్యాక్టరీ ఏర్పాటుపై రైతులు అపోహలు వద్దు

**మండల కేంద్రాలలో కేరళ సేకరణ కేంద్రాలు ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



ఆల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై రైతులు అపోహలు చందవద్దని ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుశనివారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యాన, వ్యవసాయ, సహకార శాఖ, లోహియ ఆయిల్ పామ్ కంపనీ, మైక్రో ఇరిగేషన్ సిబ్బందికి ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణము పెరుగుదల కొరకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి మాసం వరకు వారికి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశాలు జారీచేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్యాక్టరీ ఏర్పాటు పై రైతులకు ఎలాంటి అపోహ వద్దని, గెలల కోత ప్రారంభమైనప్పటి నుండి ప్రతి మండల కేంద్రములో గెలల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉద్యాన శాఖ, లోహియా కంపనీ సమన్వయముతో రైతుల వద్ద నుండి ప్రభుత్వం నిర్ధారించిన రేటుకి గెలలు కొనుగోలు చేస్తామని మరియు 10 రోజులలో రైతుల బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ చేయబడునని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్, జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఏడిఎలు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, వ్యవసాయ, ఉద్యాన విస్తీర్ణ అధికారులు, ప్రాథమిక సహకార సంఘాల సి ఈ ఓ లు, లోహియా కంపనీ జనరల్ మేనేజర్, క్షేత్ర సిబ్బంది మరియు డ్రిప్ సిబ్బంది పాల్గొన్నారు.

## హోం గార్డ్స్ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో చనిపోయిన హోంగార్డ్ కె.చంద్రయ్య కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర హోం గార్డ్స్ సంక్షేమ నిధి నుంచి మంజూరైన 15 వేల రూపాయల చెక్‌ను అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ తన కార్యాలయంలో శనివారం అందజేశారు. ప్రజా భద్రత కోసం పని చేసి మరణించిన సిబ్బంది కుటుంబాన్ని ఆదుకోవడం తమ బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్, హోంగార్డ్స్ ఆర్ఐ పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగా వైభవంగా అయ్యప్ప పడిపూజ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ ఆధ్యాత్మికతతో పాటు శాస్త్రీయ సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచింది. బోనాల కనుకయ్య-విజయ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాపడి పూజ మహోత్సవం, అయ్యప్ప స్వామి వ్రత దీక్షల సారాన్ని ప్రతిబింబిస్తూ భక్తుల్లో అపారమైన ఆధ్యాత్మిక



ఉత్సాహాన్ని నింపింది. శాస్త్రోక్త విధానంలో, శ్రీ శాస్తా అర్చన రత్నం బ్రహ్మశ్రీ శ్రీ సంకేపల్లి భరత్ కుమార్ శర్మ (బాలు) గురుస్వామి (శ్రీ సుబ్రమణ్య స్వామి ఉపాసకులు) వారి వైదిక నిర్వహణలో జరిగిన పూజా కార్యక్రమాలు భక్తులను అంతర్ముఖులను చేశాయి. దీక్ష, నియమాలు, సమానత్వ భావనను ప్రతిపాదించే అయ్యప్ప తత్వం!!కుల, మత భేదాలకు అతీతంగా అందరినీ ఒక్కటిగా నిలబెట్టే సందేశాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా చాటింది. ఈ వేడుకలకు అతిథిగా హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భక్తులతో కలసి స్వామి దర్శనం చేసుకుని, గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొనడంతో మహాత్మా నగర్ పరిసరాలు శరణుఘోషలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సూర్య దినపత్రిక బ్యూరో బోనాల వెంకటేష్, ఆంధ్రప్రభ జిల్లా బ్యూరో బోనాల మల్లికార్జున్, జనగామ రాజేంద్రప్రసాద్, కంటాయపాలెం వంశీకృష్ణతో పాటు పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాష్ట్రస్థాయి జూడో పోటీలకు మానేరు విద్యార్థి ఎంపిక

**కరీంనగర్ స్పోర్ట్స్,ప్రభాతవార్త:**

హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనున్న 69వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్ 14 బాల బాలికల జూడో చాంపియన్ షిప్ పోటీలకు మానేరు విద్యాసంస్థల విద్యార్థిని ఎంపికైనట్లు పి ఈ టి సిలివేరి మహేందర్ ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు. డిసెంబర్ 18న కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో 23 కేజీల లోపు బాలికల విభాగంలో పాఠశాలకు చెందిన బండారి జాహ్నవి బంగారు పతకాన్ని కైవసం చేసుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.




ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జాహ్నవిని చైర్మన్ కడారి అనంతరెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయిలో రాణించి బంగారు పతకాన్ని కైవసం చేసుకొని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపల్ జి సరితా రెడ్డి తో పాటు పిఈటిలు మహేందర్, జమీదా, తిరుపతి, స్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులు, అభినందించారు.

# ఘనంగా పారమిత టెర్ర నోవా

**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:**

పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా శనివారం జరిగాయి... టెర్ర నోవా పేరుతో నిర్వహించిన వేడుకలు అంబరానంటాయి... చిన్నారుల ఆట పాటలు ఆహుతులను ఆద్యంతం ఆకట్టుకున్నాయి.. పారమిత విద్యా సంస్థల అధినేత డా.ఇ. ప్రసాద్ రావు





కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై , జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు . విద్యార్థుల కృషిని అభినందించి, వారు సర్వతోముఖ వికాసానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పారమిత స్కాలర్‌షిప్ పరీక్షను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంత రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు, విద్యావేత్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గడి పాఠశాలలో ఘనంగా పోషణ అవగాహన కార్యక్రమం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

పట్టణంలోని ప్రాథమిక పాఠశాల యస్.ఆర్.ఎస్.పి క్యాంప్ గడి, కల్లూరు రోడ్, కోరుట్ల నందు ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు 126 రకాల వంటకాలు తయారు చేసి పాఠశాలకు తీసుకొచ్చారు. వండుకొని తీసుకువచ్చిన ఆహారంలో ఉన్న పోషక విలువలు, వాటి వల్ల పిల్లలకు కలిగే



లాభాలను తల్లిదండ్రులకు వివరించారు. సమతుల ఆహారం ప్రాముఖ్యత, జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్య సంరక్షణలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు, ఉపాధ్యాయులు పూర్ణచందర్, అబ్దుల్ రవూఫ్, రాజ్‌కుమార్, ధనలక్ష్మి, సుమలత, సరస్వతి, భవాని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి గణితం,టాలెంట్ టెస్ట్..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు నందు శనివారం మండల స్థాయి గణితం పోటీలు నిర్వహించారు. పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ముగ్గురు చొప్పున విద్యార్థులను మండల కేంద్రం లోని పాఠశాలలో , క్విజ్ పోటీ నిర్వహించారు. పోటీల్లో ప్రతిభను కనబరిచిన విజేతలకు మండల విద్యా శాఖ అధికారి మధుసూదనా చారి ముఖ్యఅతిథిగా పాల్గొని సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డి.శ్రీనివాస్, మ్యాథ్స్ ఫోరం,జిల్లా కార్యదర్శి, బిక్షపతి, మండల అధ్యక్షులు రవీందర్ కార్యదర్శి రూప్సీ,గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూల





మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. పాఠశాల లో ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శన ఎగ్జిబిషన్ స్టాల్ ను ప్రారంభించారు. ఈ ప్రదర్శన లో మానసిక లెక్కలు, జామెట్రీ, అకృతులు గణిత నమూనాలు ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు వి. నర్సింహారెడ్డి మాట్లాడుతూ దైనందిన జీవితంలో గణితం చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. అనంతరం నిర్వహించిన క్విజ్, ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఎస్ శివ కుమార్, వివేకానంద చారి, ఉషశ్రీ, తిరుమల, కవిత, రాజేశం విద్యార్థులు పాల్గొన్నారు

# కోదాడ సీఐ,ఎస్సైపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి.

**మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు,యువ న్యాయవాదికనకం నరేష్**

**మానకొండూర్, ప్రభాతవార్త :**

కోదడాలో దళిత యువకుడిని లాకప్ డెత్ చేసిన ఘటనలో రూరల్ సీఐ ప్రతాప్ లింగం, చిలుకూర్ ఎస్సై సురేష్ రెడ్డిలపై హత్య కేసు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జిల్లా మాజీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు, యువ న్యాయవాది కనకం నరేష్ డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో నరేష్ మాట్లాడుతూ.. దళిత యువకుడిని లాకప్ డెత్ చేసిన ఘనలో సీఐ, ఎస్సైలను ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేసినంత మాత్రన ఇటువంటి లాకప్ డెత్ లు ఆగిపోవని ఆరోపించారు. దళిత యువకుడైన కర్ల రాజేష్ ను అక్రమంగా పోలీసులు కస్టడిలోకి తీసుకొని



నాలుగు రోజుల పాటుగా తీవ్రంగా నిర్బంధించి, వేదింపులకు, చిత్రహింసలకు గురిచేసిన సంబంధిత అధికారులపై హత్యనేరంతో పాటుగా ఎస్సీ,ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఆ ఘటనకు భాధ్యులైన సంబంధిత అధికారులను పూర్తిగా ఉద్యోగ సర్వీస్ నుండి తొలగించాలన్నారు. మృతి చెందిన కర్ల రాజేష్ తల్లి కర్ల లలితమ్మకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రేవంత్ రెడ్డి సర్కారు యువన్యాయవాది కనకం నరేష్ డిమాండ్ చేశారు.

## డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని ఆర్డీవో కు వినతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ ప్రాంత ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపే డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనలను ప్రభుత్వం విరమించుకోవాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. శనివారం హుజురాబాద్ కేసి క్యాంపు లోని హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబుకు ప్రజా సంఘాల నాయకులు డంపింగ్ యార్డు ప్రతిపాదనను రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా మడికొండలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను ప్రజల వ్యతిరేకతతో అక్కడి నుండి తీసివేసి హుజురాబాద్ శివారులోని గణేష్ నగర్ లో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ లో ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాలోని పలు పట్టణాల మున్సిపాలిటీల చెత్తను తీసుకుని వచ్చి రీ సర్క్యులేషన్ పేరుతో కరెంటును ఉత్పత్తి చేస్తారని అన్నారు. మడికొండలో ఏర్పాటు చేయాలనుకున్న డంపింగ్ యార్డ్ ను అక్కడి ప్రజల ఆగ్రహంతో హుజురాబాద్ కు తరలించడం హుజురాబాద్ లో ఉన్న ప్రజలు ఆరోగ్యంగా ఉండనవసరం లేదని వారన్నారు. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. డంపింగ్ యార్డ్ ద్వారా 10 గ్రామాల ప్రజలు, రైతులు మానసికంగా, అనారోగ్యంగా, అంగవైకల్యంగా, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులు, అన్ని రకాల వ్యాధులు, చర్మ, శ్వాస కోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయానికి, జంతువులకు, పక్షులకు నష్టం జరిగే ప్రమాదం ఉందని, పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్న డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ముందుకు వస్తే ఈ ప్రాంత ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, ఎండి. ఖాలిద్ హుస్సేన్, మార్త రవీందర్, సాదుల రవీందర్, బీమోజు సదానందం, గోస్కుల ముత్యం రాజు, బొంగోని రాజమోళి, ఆర్. నర్సయ్య, ఎన్. రవి కుమార్, శ్రీనివాస్ పటేల్, కొత్తూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచులుగా సీడ్స్ ఆర్గనైజర్లు...

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామ సర్పంచ్ గా సీడ్స్ ఆర్గనైజర్ గెల్లు శ్రీనివాస్, అదే విధంగా మండలములోని హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ గా సీడ్స్ ఆర్గనైజర్ జడల శ్రీకాంత్, బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన సీడ్స్ ఆర్గనైజర్ మండల కుమార్ లు ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు.

**-- రాజకీయ కురువృద్ధుని ఓటమి...**

వీణవంక మండలం హిమ్మత్ నగర్ సర్పంచ్ గా గెలుపు పొందిన శ్రీకాంత్ (కాంగ్రెస్) తమ సమీప అభ్యర్థి రాజకీయ కురువృద్ధుడు ఒక సారి ఎంపిటిసి, ఒకసారి సర్పంచ్ గా పనిచేసిన గెల్లు మల్లయ్య యాదవ్ పై 400 ఓట్ల మెజారిటీ తో గెలుపొంది హౌరా అనిపించుకున్నాడు. లస్మక్కపల్లి సర్పంచ్ గా గెలుపొందిన శ్రీనివాస్ (కాంగ్రెస్ )గతములో ఉప సర్పంచ్ గా పనిచేసిన సేవా, రైతులతో సత్సంబంధాలు ఉండడం వలన తన సమీప అభ్యర్థి పై విజయం సాధించాడు. అదే విధంగా బ్రాహ్మణ పల్లి గ్రామం నుండి సీడ్ ఆర్గనైజర్ మండల కుమార్ (బిఆర్ఎస్) తనకు రైతులతో ఉన్న సంబంధాలతో మొదటిసారిగా తనకు పోటీలో ఉన్న తన యాదవ కుల భాందవులైన బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి తన సత్తా చాటాడు.





## బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు, మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామ



సర్పంచుల ఎన్నికల్లో తాను బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచానని, నాకు మద్దతుగా ప్రచారానికి ఈటలను వచ్చేందుకు సన్నాహం చెయ్యగా, ఆయన వస్తే బిజెపి పార్టీ నుండి ఎలాంటి సహాకారం ఉండదని, అంతేకాకుండా ఖర్చు మేమే భరిస్తామని జిల్లా బిజెపి అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ లు నన్ను అడ్డుకున్నారని, ఈటల నా ప్రచారానికి వస్తే అదే వేరే విధంగా ఉండేదని, వీళ్ళిద్దరి వలన నాకు మోసం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇలాంటి మోసపూరిత మాటలతో మండలంలో అనేక బిజెపి అభ్యర్థులు మోసపోయారని అన్నారు. వీరి నాయకత్వములో పని చేయడం ఇష్టం లేక తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపాడు. ఇప్పటికైనా బిజెపి రాష్ట్ర నాయకత్వం కలుగజేసుకొని పార్టీని బ్రతికించాలని శ్రీనివాస్ రెడ్డి కోరాడు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలిపాక సాంబయ్య మృతి

### -- టిపిసిసి ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్ పరామర్శ

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం వంగపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి కొలిపాక సాంబయ్య శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న టిపిసిసి ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ మాజీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్ నారాయణ రెడ్డి, కానిపర్తి మాజీ సర్పంచ్ మాట్ల రవీందర్, ఎన్ఎస్‌యుఐ హుజురాబాద్ అధ్యక్షులు హనుమాన్ ప్రసాద్, సీనియర్ నాయకులు కొండా తిరుపతి, కుమ్మరి ప్రశాంత్, అంకతి వెంకటేశ్వర్లు, బోయిని శ్రీనివాస్, గోల్కొండ, దిలీప్, కుమ్మరి నాగరాజ్, బుడిగ రాజు, ఎండి. అంజాత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. కొలిపాక సాంబయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ పార్టీకే ఉంటాయని నాయకులు తెలిపారు.



# హుజూరాబాద్ వార్త



## ధనుర్మాస ఉత్సవాలకు శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో నిర్వహించబడుతున్న పవిత్ర ధనుర్మాస ఉత్సవాల్లో



పాల్గొనేందుకు ఈనెల 23వ తేది మంగళవారం ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి హాజరవుతున్నట్లు సీతారామచంద్రస్వామి దేవాలయం, వికాస తరంగిణి కమిటి నిర్వాహకులు తెలిపారు. మంగళవారం రాత్రి హుజురాబాద్ లో శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి బస చేస్తారని, ఈనెల 24వ తేది బుధవారం ఉదయం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరుగనున్న ధనుర్మాస ఉత్సవాలలో పాల్గొని భక్తులతో ఉదయం కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలిపారు. పవిత్ర ధార్మిక కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి దివ్య అనుగ్రహం పొందాలని వారు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో సాంకేతిక విద్య

### -- మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి మెరుగైన సాంకేతిక విద్య అందించేందుకు కిట్స్ కృషి చేస్తుందని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్




అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అటల్ ఎఫ్డిపి వర్క్ షాప్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరునికి చదువుకునే అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యముతో గ్రామీణ ప్రాంతంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలను ప్రారంభించామన్నారు. కళాశాలలో ఉన్న వసతులను విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధనను ఉపయోగించుకొని సామాజిక సమస్యలు పరిష్కరించే పరిశోధనలు చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ వర్క్ షాప్ కోసం దేశములోని వివిధ ప్రాంతాల నుండి 71 మంది పీజీ విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు హాజరయ్యారన్నారు. గతంలో రెండు అటల్ ఎఫ్డిపీలు నిర్వహించామని అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో ఉన్న ఆధునాతన పరిశోధనలపై చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సమన్వయకర్త శ్యాం సుందర్, అధ్యాపకరాలు ఎన్. లలిత, విభాగాధిపతి బి. రమేష్ పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులు

### ఆర్డీవో జీవాకర్ రెడ్డి

కోరుట్ల, ప్రభాతవార్త :

సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని కోరుట్ల డివిజన్ ఆర్డీవో జీవాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ డైరీ రూపకంగా రూపొందించిన వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం పుస్తకం ను ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయో వృద్ధులైన తల్లిదండ్రులను విస్మరించే పిల్లలు శిక్షార్హులే నన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు పబ్బా శివానందం, ఉపాధ్యక్షుడు ఎమ్.డి.సైఫోద్దీన్ , లక్ష్మీ ్మనారాయణ, వెంకటేశ్వర్ రావు, పీసరి అశోక్ కుమార్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం

యూరియా ట్రాకింగ్ యాప్ సిద్ధం
జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
మహేష్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన కలెక్టర్



పెద్దపల్లి, ప్రభాతవార్త:
యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయడం సులభతరం అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల మహేష్ ఫెర్టిలైజర్స్ ఎరువుల షాపును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు, అపోహాలు అవసరం లేదని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా ప్రతి రైతుకు చేరాలని ఉద్దేశంతో జిల్లాలో యూరియా ట్రాకింగ్ యాప్ సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. గత నెల రోజుల నుండి యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు జిల్లాలో పర్యవేక్షించామని కలెక్టర్ తెలిపారు. మనం అనుసరించిన విధానాన్ని పరిశీలించిన ప్రభుత్వం మరింత మెరుగ్గా యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఓలా, ఉబర్ వంటి యాప్ లలో ట్యాక్సీ ఎలా బుక్ చేస్తామో , అదేవిధంగా సులభంగా ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్ కు స్వయంగా వచ్చి లేదా ఇతరులతో తమ బుక్ చేసుకున్న బస్తాల వివరాలు, ఓటిపి చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని, ఈ యాప్ ఉపయోగించడం వల్ల రైతులు సమయం వృధా కాదని, క్యూలైన్లలో నిలబడకుండా సరైన సమయంలో వచ్చి యూరియా తీసుకువెళ్ళవచ్చని అన్నారు. యాప్ విధానం ద్వారా రైతులు అవసరానికి మించి యూరియా తీసుకొని వెళ్లి స్టాక్ పెట్టుకోవడం నియంత్రించవచ్చని, చిన్న సన్న కారు రైతులకు ఎటువంటి యూరియా కొరత రాకుండా ఉంటుందని తెలిపారు. రైతులు తమ వ్యవసాయ భూమి వివరాలు తమకు ఎంత యూరియా అవసరమంటుందో ఇంకా ఎన్ని కావాలో అనే అంశాలు ఈ యాప్ లో నమోదవుతాయని కలెక్టర్ తెలియజేశారు. రైతులు ఈ యాప్ ను ఉపయోగించడం సులభంగా ఉంటుందని ప్రతి ఒక్కరు యాప్ ఉపయోగించుకొని యూరియా కొనుగోలు చేయాలని ఆప్ ఉపయోగించడంలో ఏదైనా సమస్యలు ఏర్పడితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఓలు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## కూరగాయల మార్కెట్ ఫుడ్ ఫెస్ట్

గోదావరిఖని ,ప్రభాతవార్త;



పారిశ్రామిక ప్రాంతంలోని గోదావరిఖనిలో శనివారం కృష్ణవేణి విద్యాసంస్థల ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ , ఫుడ్ ఫెస్ట్ అంగరంగ వైభవంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ఆకర్షణీయ వేషధారణలో పాల్గొని, సరసమైన ధరలకు తాజా కూరగాయలు, వివిధ రకాల వంటకాలను విక్రయించారు. చిన్నారుల్లో వ్యాపార దృక్పథం, పోషకాహారంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.అనంతరం మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నారులతో ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించడం కృష్ణవేణి విద్యాసంస్థల ప్రత్యేకత అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఇవి దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు, పోషకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కృష్ణవేణి విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని డైరెక్టర్ అభినందించారు.

# వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన బాల వికాస బృందం



రామగిరి, ప్రభాతవార్త:
రామగిరి మండలం రాజాపూర్ గ్రామ ప్రజలు రక్షితమైన శుద్ధ జలాలను అందించేందుకు సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఉప సర్పంచ్ కలవేన శ్రీకాంత్ బాల వికాస సేవా విభాగాన్ని సంప్రదించారు. దీంతో బాల వికాస బృందం శనివారం రాజాపూర్ గ్రామాన్ని సందర్శించింది. గ్రామ ప్రజలకు తమ వంతు సహాయంగా దాదాపు రూ.5 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలకు మరింత మేలు చేకూర్చే విధంగా బాలవికాస సంస్థ ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్ శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో లద్నాపూర్ గ్రామ సర్పంచ్ వనం రాంచందర్ రావు, వార్డు సభ్యులు కాల్వ రజిత శ్రీనివాస్, కలవేన స్వరూప రమేష్, కన్నూరి శశికుమార్, కాదాసి రమేష్, హాఫీజుద్దీన్ గారు, అలాగే నాయకులు మాటేటి రవి, ఉమ్మనవేన కుమార్, ఉగ్గె ప్రశాంత్, మాటేటి శ్రీనివాస్, కన్నూరి వెంకటి, మొగిలిరేణుక, నిట్టూరి స్వరూప, గరిగంటి దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జీడీకే-1 ఇన్‌క్లైన్‌లో దుర్గామాత ఆలయ వార్షికోత్సవం

గోదావరిఖని, ప్రభాత వార్త:



రామగుండం ఆర్జీ-1 ఏరియా పరిధిలోని జీడీకే-1 ఇన్‌క్లైన్‌లో ఉన్న దుర్గామాత ఆలయ 24వ వార్షికోత్సవంను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ..జీడీకే-1 ఇన్‌క్లైన్‌లో అధికారులు, ఉద్యోగులు కలిసి మెలసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉద్యోగుల్లో భక్తి భావాన్ని పెంపొందించడమే కాకుండా పరస్పర సౌహార్దం, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ ఎల్. రమేష్ నేతృత్వం వహించగా, సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్, మేనేజర్ శ్రీ సుధీర్ జక్కుల్వార్, మానాల శ్రీనివాస్, గుర్తింపు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# మాతా శిశు హాస్పిటల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ఏసుక్రీస్తు లోక రక్షకుడు
సూపరిండెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఏసుక్రీస్తు ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు సర్వ మానవాళి పాప పరిహారం కోసం తనకు తాను తగ్గించుకొని సిలువలో మరణం పొంది మూడు దినముల తర్వాత సజీవుడుగా లేచాడని డాక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. అంతేకాకుండా స్వేచ్ఛ, సమానత్వం, ప్రేమ, కరుణ, దయా, జాలి కలిగి ఉండాలని ఏసుక్రీస్తు తన శిష్యులతో బోధించారని, అదేవిధంగా నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలని ఏసుక్రీస్తు పేర్కొన్నారని, అంతేకాకుండా క్రిస్మస్ ఒకదేశానికి ప్రాంతానికి, కుల, వర్గాలకు చెందింది కాదన్నారు. క్రిస్మస్ పండుగ ప్రపంచ దేశాల ప్రజలందరూ చేసుకునే వేడుకని తెలిపారు. ప్రపంచ దేశాలు సైతం ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటారని డాక్టర్ కే.శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ విజయ్ కుమార్, డాక్టర్లు రవీందర్, వినయ్, ప్రవళిక, అనూష రెడ్డి, హెడ్ స్టాఫ్ నర్స్ వాసంతి, భారతి, రుద్రమదేవి, శ్వేత శైలజ, సరస్వతి, స్వప్న, సౌజన్య, శ్రీలక్ష్మి ,అనిత, సామంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌కు ఘన సన్మానం

**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన రేండ్ల శారద కుమారస్వామిని టెంట్ హౌస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసం తిరుపతి, జాపతి శేఖర్, బండ సంపత్, భూసా అజయ్ తదితరులున్నారు.



## అన్నయ్య గౌడ్‌ను పరామర్శించిన సుడా చైర్మన్

సుల్తానాబాద్, ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి స్వర్గీయ అంతటి రాజలింగం గౌడ్ మాజీ ఉపసర్పంచ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం కరీంనగర్ జిల్లా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అంతటి అన్నయ్య గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సుడా చైర్మన్ వెంపొన్నం సత్యం గౌడ్ పడాల స్వామి గౌడ్ ,పడాల అజయ్ గౌడ్ ,దామోదర్ రావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## జనవరి 31 లోగా దివ్యాంగ విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులు సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
జనవరి 31 లోగా జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో 1వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న దివ్యాంగ విద్యార్థులు ప్రీమెట్రిక్ ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పి వేణుగోపాల్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరముల కోసం 9440852495 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

చొప్పదండి వార్త



# సైబర్ నేరాల పట్ల యువత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్సై నరేష్ రెడ్డి

చొప్పదండి ప్రభాత వార్త,

సైబర్ నేరాల పట్ల యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంటెడ్ స్కూల్ లో 'పైసా పైలం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో ఉన్న విద్యార్థులు, యువత, ప్రజలకు సైబర్ భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, సైబర్ నేరాలను నివారించడమే తమ లక్ష్యం అన్నారు. బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు, ఐడెంటిటీ థెఫ్ట్, లోన్ మోసాలు , ప్రకటనల మోసాలు ఆన్లైన్ భద్రతల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతకాలంలో వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను పిల్లలు ఎక్కువగా వాడుతున్నారని, వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు వివరించాలన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, లోన్ ఇప్పిస్తామని ఫోన్ చేసి సంప్రదిస్తే వాటిని నమ్మవద్దని సూచించారు. అపరిచితులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం ఆధార్, పాన్కార్డు ఇతర




వివరాలు తెలుపవద్దని అన్నారు.కార్యక్రమం ద్వారా నేర్చుకున్న ప్రతిఒక్కరూ మిగతా వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలన్నారు. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930కి కాల్ చేసి పిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి. విద్యార్థులు,పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# హమాలి కార్మికులకు బ్లాంకెట్ల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ తొడుపునూరి లక్ష్మయ్య పుట్టినరోజు సందర్భంగా 40 మంది హమాలీ కార్మికులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్ మాట్లాడుతూ చలికాలం లో చలికి ఇబ్బంది పడుతున్న హమాలీ కార్మికులకు బ్లాంకెట్స్ ఇవ్వడం చాలా అభినందనీయం అని తెలిపారు. పుట్టినరోజున ఇలా సేవా కార్యక్రమాలు చేయడం అభినం దనీయమని క్లబ్ కార్యవర్గం సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్,జోన్ చైర్మన్, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, క్యాబినెట్ సభ్యులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్ననిరుపేదల దహన సంస్కారాల ఆర్థిక సాయం లో భాగంగా కీర్తిశేషులు ఎలిగేటి వెంకట కృష్ణయ్య భార్య అంజవ్వ( 80) సంవత్సరాల ఒంటరి వృద్ధ మహిళ అనారోగ్యంతో మరణించగా సమీప బంధువులు ఆర్థిక సాయం కొరకు రామకృష్ణ సేవాసమితిని సంప్రదించగా సేవాసమితి సభ్యులు పైడ మహేష్ ( మహేష్ సూపర్ మార్కెట్ ) స్పందించి అంజవ్వ అంతిమ సంస్కారులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం సేవ సమితి సభ్యులు పడకంటి కృష్ణ విశ్వహిందూ పరిషత్ చొప్పదండి అధ్యక్షులు అందజేశారు రామకృష్ణ సేవాసమితి పైడా మహేష్ కు కృతజ్ఞతలు తెలిపారు

# నేడు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## -మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్



మల్యాల , ప్రభాతవార్త:

నేడు జిల్లా కేంద్రంలో నిర్వహిం చనున్న నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ పడే కేసులను పరిష్కరిం చుకునేందుకు సువర్ణ అవకాశమని మల్యాల నరేష్ కుమార్ తెలిపారు, మండలంలో పలు కేసులలో కోర్టులో పెండింగ్లో ఉండి, రాజి పడడానికి వీలుగా ఉన్న కేసులకు సంబంధించిన వారు పరస్పరం అవగా హనతో రాజీ పడేందుకుగాను ఆదివారం రోజు జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఆయా కేసులలో ఇరువర్గాలు రాజీ కుదుర్చుకోవడమే రాజా మార్గమని, కేసులు కోర్టులో పెండింగ్ లో ఉంటే, ఏళ్ల తరబడి తిరిగి, డబ్బు వృధా, సమయం వృధా చేసుకోకుండా రాదే కుదుర్చుకునేందుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక లోక్ అదాలత్ లో కేసులను రాజీతో పరిష్కరించుకోవచ్చు నని, ఈ అవకాశాన్ని ఇరు వర్గాలు రాజీకి అంగీకరించే వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ నరేష్ కుమార్ కోరారు,

# గీర్వాణి విద్యాలయంలో ముందస్తుగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ జ్యోతి ప్రజల్వన తో మొదలుపెట్టారు. పాఠశాల ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్ మాట్లాడుతూ ధ్యానం అనేది చికాకుగా ఉన్నా మనసును శాంత పరిచి తమలో దాగి ఉన్న అనంతమైన శక్తి మూలాన్ని గుర్తించడంలో సహాయపడే ఒక నైపుణ్యం వంటి దన్నారు. ధ్యానం చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని రోగనిరోధక శక్తిని పెంచుతుందని ధ్యానం అనేది మతం కాదు దీక్ష పట్టుదల సంకల్పం లక్ష్యసాధన గల నవ సమాజ నిర్మాణానికి ధ్యానం ఒక వారధి అవుతుందన్నారు. మనసా వాచా, కర్మణా త్రికరణశుద్ధిగా చేయాలని ప్రబోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# అంజన్న ఆలయంలో మోకాళ్లపై నడిచి ప్రదక్షిణలు

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం లో ముత్యంపేట గ్రామానికి చెందిన దుబ్బాక నరసమ్మ (80) భక్తురాలు ముత్యంపేట సర్పంచ్ గా దారం ఆదిరెడ్డి గెలవాలని ఎన్నికలకు ముందు మొక్కుకోగా, తన కోరిక నెరవేరినందున శని వారం కొండగట్టు ఆలయం కు వచ్చి వృద్ధురాలైన నరసమ్మ ఆల యం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షి ణలు మోకాళ్ళపై నడిచి తన మొక్కు తీర్చుకున్నారు.

# యూరియా కోసం రైతులు యాప్‌లోనే బుక్ చేసుకోవాలి

మల్యాల ,ప్రభాతవార్త



ప్రతిసారి రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ప్రత్యేకించి యాప్ రూపొందించిందని , ఈ యాప్ లోనే రైతులు తమకు కావలసిన యూరియాను బుక్ చేసుకుని ఇబ్బందులు లేకుండా అందు బాటులో యూరియాను పొందవచ్చునని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ అన్నారు, మండలంలోని పోతారం లో శనివారం రైతులకు ప్రత్యేక యాప్ పై అవగాహన కల్పించారు, ఈ యాప్ లోనే అన్ని వివరాలు నమోదు చేసుకోవడం వల్ల, దగ్గరలోని ఫర్టిలైజర్ పాయింట్ వివరాలు కూడా తెలపడం జరుగుతుందని దీని ద్వారా వెంటనే రైతు తమకు కావలసిన యూరియాను పొందే సౌకర్యం ఉందని, ఈనెల 22 నుండి ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుందందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, కార్యక్రమంలో పోతారం సింగిల్ విండో సీఈవో కంఠం గంగాధర్ పాల్గొన్నారు,

# మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌లో గురుకుల విద్యార్థి ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్ట ణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురు కుల పాఠశాల పదవ తరగతి విద్యార్థి అశ్విత గణిత శాస్త్ర టాలెంట్స్ లో అ త్యంత ప్రతిభ కనబ రిచి మండల స్థా యిలో ప్రథమ స్థానములో నిలిచారు ఈ మేరకు తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని మానవ విద్య వనరుల కేంద్రంలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు మండలంలోని పాఠశాలల నుండి ప్రతి పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జిల్లా స్థాయికి అశ్విత ఎంపిక కావడంతోగురుకుల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి ప్రత్యేకంగా అభినందించారు గణిత ఉపాధ్యాయులు అభినందించారు

# వేములవాడలో అధ్వానంగా మారిన ప్రధాన రహదారులు

**-గుంతల రోడ్లు, దుమ్ము దూళితో ఇబ్బంది పడుతున్న ప్రజలు, వాహనదారులు**

**-పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారులు అధ్వాన స్థితికి చేరుకున్నాయి. రోడ్డుపై రావాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. ఎక్కడ చూసినా గుంతలు దుమ్ము ధూళి నెలకొంది. వేములవాడలో నిత్యం వందలాది వాహనాలు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు, లారీల వంటి భారీ వాహనాలు ప్రయాణించే ప్రధాన రహదారులు గుంతల మయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని



తిప్పాపూర్ బస్టాండ్, మొదటి బైపాస్, రెండవ బైపాస్, చెక్కపల్లి బస్టాండ్ నుంచి కోరుట్ల బస్టాండ్‌కు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమైంది. రహదారిపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.. అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినప్పటికీ అవి ప్రయోజనకరంగా లేకపోవడంతో సమస్య యథావిధిగా కొనసాగుతోంది. ముఖ్యంగా చెక్కపల్లి బస్టాండ్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు రోడ్డు వెడల్పు చేసేందుకు చదును చేసిన కాంట్రాక్టర్లు పనులు మాత్రం ప్రారంభించలేదు దీనితో ఈ రోడ్డులో వాహనాలు వెళ్లినప్పుడు దుమ్ము లేచి ఆ ప్రాంతంలోని దుకాణదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నెల రోజుల క్రితం రోడ్డును చదును చేసిన కాంట్రాక్టర్ ఇంతవరకు పనులు ప్రారంభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా తొందరగా రోడ్డును పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు

# రైస్ మిల్లును సీజ్ చేసిన సివిల్ సప్లై అధికారులు

## కొనాయిపల్లిలోని శ్రీ ఆంజనేయ రైస్ మిల్లులో అధికారుల తనిఖీలు

వేములవాడ టౌన్,ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్ లో పరిధిలోని కొనాయి పల్లి లో గల శ్రీ ఆంజనేయ రైస్ మిల్లు లో సివిల్ సప్లై అధికారులు శనివారం సాయంత్రం ఆకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించి ధాన్యం బస్తాలలో తేడాలు ఉండడంతో రైస్ మిల్లును సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సివిల్ సప్లై అధికారి



చంద్ర ప్రకాశ్ మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్ లో 22 వేల 213 క్వింటాళ్ల ధాన్యం దించుకోగా ఈ మొత్తం ఖరీఫ్ సీజన్ లో ఇంత వరకు కస్టమ్ మిల్లింగ్ రైస్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కి కూడా ఇవ్వలేదని నోటీసులు జారీ చేసిన యాజమాన్యం అందుబాటులో లేక పోవడంతో మిల్లుకి గోడ పై ఇది వరకే నోటీసులు అంటించామని తెలిపారు. యాజమాన్యం మధ్య విబేధాల కారణంగా సిఎంఆర్ కూడా చెల్లించేలేదని తెలిసిందనీ అన్నారు. దీనిపై పోలీస్ కంప్లైట్ కూడా ఇచ్చామని, మిల్లులో ధాన్యం బస్తాలలో 55 వేల 534 బస్తాలలో లెక్కించగా 34 వేల 493 బస్తాలు మాత్రమే ఉన్నాయనీ,ఉన్న బస్తాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు తదుపరి చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు

## గ్రూప్3 ఫలితాల్లో నర్సింగాపూర్ యువకుడు

చందుర్తి ప్రభాత వార్త:



ఇటీవల వెలబడిన గ్రూప్ 3 ఫలితాల్లో చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పేరుక అజయ్ హోంశాఖ లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించాడు, గ్రూప్ 3 లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అజయ్ ను అభినం దించారు. అజయ్ తండ్రి శ్రీనివాస్ గ్రామంలో హమాలి కార్మికుడిగా, తల్లి లచ్చవ్వ కూలి పనులు చేస్తూ కుమారుడిని ఉన్నత చదువులు చదివించారు. ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమవుతూ అనుకున్న లక్ష్యాన్ని చేరడం ఇతరులకు ఒక ప్రేరణగా నిలిచాడు.

## మర్రిగడ్డలో వాహనాల తనిఖీ

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో శని వారం సాయంత్రం పోలీ సులు వాహనాల తనిఖీ చేపట్టారు. గ్రామంలోని సుభాష్ విగ్రహం వద్ద పోలీసులు వాహన ధ్రువీ కరణ పత్రాలు, ఇన్సూ రెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదార్లకు జరిమానా విధించి వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ రంగస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జోగాపూర్ పాలకవర్గాన్ని సన్మానించిన ప్రభుత్వ విప్

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా గంట మల్లేశం వార్డు సభ్యులుగా గదరాశి రాజు, నారాయణ గౌడ్, మంగవ్వ తదితరులు ఎన్నిక కాగా పాలకవర్గాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం శాలువలతో సన్మానించారు, గ్రామ సర్పంచ్ స్థానం చేజారినప్పటికీ మెజార్టీ వార్డు స్థానాలు, ఉపసర్పంచి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది, ఎన్నికల్లో ఓటమి చెందిన సర్పంచ్ అభ్యర్థి నాగం గణేష్ కు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ మాజీ సర్పంచ్ నాగం రాజ మల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమర బండ సాయి నాయకులు గాజుల శ్రావణ్, ఎండి గౌస్, శంకర్, ఎల్లయ్య, పవన్ గౌడ్, మారుపాక రాజేశం, మహమూద్, నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.




## బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో మహారాజ్ సంత్ గాడ్గే బాబా వర్ధంతి వేడుక

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



మహారాజ్ సంత్ గాడ్గే బాబా 69 వ వర్ధంతి సందర్భంగా వేములవాడ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో సంత్ గాడ్గే బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా బీసీ సాధికారిత సంఘం నేతలు నివాళులు అర్పించారు. అనంతరం బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండా దేవయ్య మాట్లాడుతూ,మహారాజ్ సంత్ గాడ్గే బాబ రజక కులంలో జన్మించిన మహానుభావు డని,గొప్ప సంఘ సంస్కర్త అని,రజక కులంలో జన్మించిన సంత్ గాడ్గే బాబా రజక కులానికే గర్వకారణం కాకుండా,యావత్ బీసీ కులానికి గర్వకారణమని అన్నారు.మహారాష్ట్ర ప్రభుత్వం తన పేరున విశ్వవిద్యాలయాన్ని,పోస్టల్ స్టాంపు ల వంటి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టడం గొప్పతనమని అన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ మాట్లాడుతూ,మహారాజ్ సంత్ గౌడ్గే బాబా ,దైవ భక్తికి సంబంధించిన సంకీర్తనలతో,ప్రజలను చైతన్య పరుస్తూ,రోడ్లను శుభ్రపరుస్తూ ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేసిన మహానుభాడని,ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను ఆదర్శాలను ప్రభుత్వాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం నేతలు ఇల్లందుల వెంకటేష్, దేవయ్య, పిన్నింటి హన్మాండ్లు,బుర్ర దశగౌడ్,కోరుధాల తిరుపతి,కుంభం రవీందర్,చేను హేలవతి,ముద్రకోల నర్స య్య,మొగిలి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఇరుముడితో శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప సేవా సమితి స్వాములు ఇరుముడితో శనివారం శబరిమలకు బయలుదేరారు,కార్తీక మాసంలో అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వామి మాలలు ధరించి 41 రోజులు పవిత్రతతో పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో ఆ అయ్యప్ప స్వామిని స్మరిస్తూ మండలంలో వివిధ గ్రామాల్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజలు జరిపి, మండల కాలం దీక్ష పూర్తి చేసిన తర్వాత అయ్యప్పకు ప్రీతి పాత్రమైన ఇరుముడితో చందుర్తి మార్కండేయ దేవాలయంలో రాచర్ల శ్రీనివాస్ గురుస్వామి ఈ అయ్యప్ప స్వాములకు ఇరుముడికి కట్టగా అయ్యప్ప స్వామికి పవిత్రమైన నెయ్యాభిషేకాన్ని టెంకాయలు తీసుకొని, కన్నె స్వాములను తీసుకొని గురుస్వాములు ఇరుముడితో శబరిమలకు బయలుదేరారు, ఈ యాత్రలో గురుస్వాములు తిప్పని శ్రీనివాస్ స్వామి, రాజూరి రవీందర్, మర్రి మల్లేశం, లింగాల లింగయ్య, లింగాల రాజయ్య, మర్రి లక్ష్మణ్, సిరికొండ కనకయ్య, మార్త మల్లేశం, అయ్యప్ప స్వాములు ఉన్నారు.

# కాంట్రాక్టర్ల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఫారెస్ట్ కాంట్రాక్టర్ల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని సింగరేణి ఫారెస్ట్రీ డెవలప్‌మెంట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వంగ వీరాస్వామి, అధ్యక్షులు సుంకర విజయ ఉమార్ విజ్ఞప్తి చేశారు. ప్రెస్‌భవన్‌లో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ల మాదిరిగా ఫారెస్ట్ కాంట్రాక్టర్స్‌కి కూడా రిజిస్ట్రేషన్ పద్ధతి ప్రవేశ పెట్టాలని, అన్ని రకాల ఫారెస్ట్ టెండర్లను సివమిలర్ ఎక్స్‌పీరియన్స్‌తో మాత్రమే అనుమతించాలని, ఇఎండిని సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ల మాదిరిగా 2.5 శాతానికి కుదించాలని, నర్సరీలో ప్రవేశ పెట్టనున్న సిఎంపిఎఫ్ అమలు విధానాన్ని పార్కులు, గార్డెన్‌ల టెండర్ల మాదిరిగా అమలు చేయాలని, ప్రస్తుత మార్కెట్ రేట్లకు అనుగుణంగా



ఎఫ్ఎస్ఆర్, హెచ్ఎస్ఆర్ రేట్లను పెంచాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గుడి నారాయణ రెడ్డి, ఎస్.రాజయ్య, కె.కళాధర్ రెడ్డి, బి.సంతోష్ కుమార్, మహేంద్ర చారి, సంపత్ తదితరులున్నారు.

## ప్రశంస పత్రం అందుకున్న తాసిల్దార్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ప్రజావాణి రెండో వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి ప్రశంస పత్రం అందుకున్న స్థానిక తాసిల్దార్ జగదీశ్వర్ రావు కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను రాష్ట్రస్థాయి ప్రశంస పత్రం గ్రహీత కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం అమలులో మంచి పనితీరు కనబరిచిన స్థానిక తహసిల్దార్ ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించిందని, భవిష్యత్తులో కూడా ఇదే పనితీరు కనబర్చాలని, పెద్దపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం లో ముందంజలో ఉందని, ప్రశంసిస్తూ ,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

## సింగరేణి ప్రభావిత గ్రామంగా ఆదివారంపేటను పరిగణించాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్షకు సర్పంచ్ వినతి

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి ప్రభావిత గ్రామంగా రామగిరి మండలంలోని ఆదివారంపేటను పరిగణించాలని సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ విజ్ఞప్తి చేశారు. మంథని జెఎన్‌టియు కళాశాలలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు గ్రామ సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ శనివారం వినతి పత్రం అందజేశారు. ఆదివారం పేట గ్రామం పక్కనే ఉన్న ఓసీపీ 2 ప్రాజెక్టు బ్లాస్టింగ్ ద్వారా తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని, దుమ్ము దూళితో, కలుషిత గాలి పీల్చి తీవ్రంగా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని, భూగర్భ జలాలు అడుగంటిపోయి త్రాగునీటికి ఇబ్బందులు గురవుతున్నామని, కావున గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, సోలార్ వీధిలైట్లు ఏర్పాటు, తాగునీటికి ఇబ్బంది లేకుండా గ్రామంలో ఉన్న ఆర్వో ప్లాంట్ ను మరమ్మత్తులు చేయించాలని, గ్రామంలో సిసి రోడ్లు మంజూరు చేయించి గ్రామాన్ని సింగరేణి ప్రభావిత గ్రామంగా పరిగణించి సింగరేణి పరంగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## మిస్సింగ్ కేసు నమోదు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** మంథని మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన మాలోతు చిన్న రాజు కనిపించడం లేదని గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ కె.రమేష్ తెలిపారు. మాలోతు చిన్నరాజు అనారోగ్య సమస్య రీత్యా గత నాలుగు రోజుల క్రితం గోదావరి ఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అడ్మిట్ అయ్యాడని తెలిపారు. ఈ నెల 19న ఉదయం ఎటో వెళ్లిపోయాడని, ఎంత వెతికిన కనిపిం చకపోయేసరికి అతని భార్య అయిన మాలోతు పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## నేత్రదాత కుటుంబానికి ప్రశంసా పత్రం

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన గుండ చంద్రమోళి ఇటీవల మరణించాడు. సదాశయ ఫౌండేషన్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వారి నేత్రాలను దానం చేయగా, శనివారం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రాన్ని అందజేసి, మృతుడు చంద్రమోళి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి, లయన్స్‌క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణా రెడ్డి, లయన్స్‌క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి, మెంబర్ నూక రమేష్ తదితరులున్నారు.

## ఆదర్శ పాఠశాలలో కేర్ టేకేర్ కోసం దరఖాస్తు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని మల్యాల గ్రామ శివారులో ఉన్న ఆదర్శ పాఠశాలలో బాలికల వసతి గృహంలో కేర్ టీకేర్ ఉద్యోగానికి ఓపెన్ కేటగిరిలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి మహేష్ తెలిపారు ఈ ఉద్యోగానికి డిగ్రీతోపాటు బీఈడీ లేదా డి ఏడ్ విద్యార్హతలు ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు ఈనెల 21 నుంచి 23 లోపు విద్యార్హతలు ఉన్న మహిళలు ఆదర్శ పాఠశాలల్లోని ప్రిన్సిపాల్ కు దరఖాస్తు అందజేయాలని ఆయన తెలిపారు

## డబ్బు క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించేందుకు శిబిరాలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవలు విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు మీ హక్కు అనే అంశంపై కలెక్టరేట్‌లో శనివారం అవగాహన శిబిరాన్ని నిర్వహించినట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ వేంకటేశ్ తెలిపారు. క్లెయిమ్ చేసుకొని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెంట్స్ మ్యూచువల్ ఫండ్స్ బీమా తదితరాలకు సంబంధించి డబ్బు క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించేందుకు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. బ్యాంకుల్లో 10 ఏళ్లకు పైగా క్లైమ్ చేసుకుని డిపాజిట్ల వివరాలు ఆర్బిఐ ఉద్గమ్ వెబ్సైట్ ద్వారా పొందవచ్చని సూచించారు. ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 31 వరకు సర్కారు వీలు కల్పించిందని తెలిపారు. డిసెంబర్ 20న నిర్వహించే అవగాహన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అపర్ణ రెడ్డి, బి.బాలనాగు, ఇంతియాజ్ అలీ తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం కోసం జనవరి 19 లోగా దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు అర్హత కలిగిన మైనార్టీస్ విద్యార్థులు జనవరి 19లోగా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసి ఫిబ్రవరి 20 లోపు ఆన్‌లైన్ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం లో సమర్పించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల ఉపకార వేతనము/ఆర్థిక సహాయం రెండు విడతలలో, 60 వేల రూపాయల వరకు విమాన చార్జీలు చెల్లించబడతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మంథని వార్త

## దర్యాపూర్ సర్పంచ్‌కు సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం దర్యాపూర్ సర్పంచ్‌గా ఎన్నికైన రాపల్లి రాజయ్యను తెలంగాణ ఉద్యమకారుల మంథని డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఆయనను సర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామ ప్రజలు రాజయ్యపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పారిపాటి దేవేందర్ రెడ్డి, కాసు సమ్మన్న, మందల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ కార్మిక, గనుల శాఖ మంత్రి జి.వివేక్ వెంకట స్వామిని మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్ ఎన్నికల్లో తన నియోజకవర్గంలో అత్యధిక సర్పంచులను గెలుపొందడం, అదేవిధంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇన్‌ఛార్జిగా ఉండి ఎమ్మెల్యే నవీన్ గెలుపు కోసం కృషి చేసిన మంత్రికి ఈ సందర్భంగా పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ బి.రాజయ్య, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ బాల అంకుష్, మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ ఆసంపల్లి శ్రీనివాస్, అంతర్గా మండల అధ్యక్షులు ఇండిబిల్లీ రవీందర్ తదితరులున్నారు.

## వాలంటీర్లకు ఎక్స్పీరియన్స్ సర్టిఫికేట్ల ప్రదానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో గత మూడు నెలలు వాలంటీర్లుగా పని చేసిన కే. స్వాతి, డి.సుజాత, జి.సరోజన, కె.రాజేంద్ర ప్రసాద్‌లను పెద్దపల్లి కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం అభినందించారు. ఈ సందర్భంగా వారికి వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ మంచి కార్యక్రమాలు చేస్తున్నదని, భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలను రూపొందించుకొని పనిచేయాలని ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు పాల్గొన్నారు.



# క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేస్తాం

### ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త



రాష్ట్రంలోని క్రైస్తవ మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వ పక్షాన కృషి చేస్తామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ హెచ్ గార్డెన్ లో శనివారం ప్రభుత్వ పక్షాన క్రిస్మస్ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకల్లో నియోజకవర్గానికి చెందిన క్రైస్తవులు పాల్గొనగా, మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ క్రిస్మస్ పండగ శాంతి, ప్రేమ, కరుణలకు ప్రతీక అని అన్నారు. మైనారిటీల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్విని ఎంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులతోపాటు పలువురికి పంపిణీ చేసి, పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత, ఆర్డీవో మధుసూదన్,మైనార్టీ వెల్ఫేర్ అధికారి చక్రు, ధర్మపురి,వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్స్ చిలుముల లావణ్య, గోపిక, స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్ , జక్కు రవీందర్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్ , అప్పం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# దొంగ మల్లన్న హుండీలో నమూనా బ్యాలెట్ పత్రాలు

### -హుండీ ఆదాయం 23 లక్షలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

శ్రీ మల్లికార్జున(దొంగ మల్లన్న) స్వామి ఆలయంలో ని హుండీ ఆదాయాన్ని శనివారం ఆలయం ప్రాంగణం లో లెక్కించారు.మండలం లోని మల్లన్నపేట గ్రామం లో శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయము (దొంగ మల్లన్న) షష్టి ఏడు వారాలు జాతర ఉత్సవాల సందర్భంగా ఆలయం లో నీ హుండీ శనివారం లెక్కించారు 23 లక్షల రూపాయలు,7 గ్రాముమిశ్రమ బంగారం,550 గ్రాముమిశ్రమ వెండి మరియు వివిధ సేవా టికెట్ల ద్వారా రూ లు 7 లక్షల రూపాయలు ఆదాయం వచ్చాయి.మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన మండలం లోని దమ్మన్నపేటకు చెందిన సర్పంచ్ ముదాం గౌతమి,మూడవ వార్డు సభ్యులు బంగుడవు రవీందర్ యొక్క నమూనా బ్యాలెట్ పత్రాల ను గ్రామానికి చెందిన ఓటరు స్వామి వారు కరుణించి వారిని గెలిపించాలని ఆలయం లోని హుండీ లో వేసి మొక్కుకున్నారు.ఆ ఇద్దరు అభ్యర్థులు గెలుపొందారు. స్వామివారి ఆశీస్సుల వల్లే వారు గెలిచారని భక్తులు నమ్ముతున్నారు. గతంలో హుండీలో భక్తులు వివిధ లేఖలు వేసిన సంగతి తెలిసిందే. హుండీలో నమూనా బ్యాలెట్



పత్రాలు వేయడం ఏమిటని భక్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. హుండీ లెక్కింపు లో జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి , ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య, ఈ వో ముద్దం విక్రమ్, పూజారి రాజేందర్, ఎస్సై ఎం. కృష్ణ సాగర్ రెడ్డి ,ఉపసర్పంచ్ ముత్యాల స్వామి ,ఆలయ ఉత్సవ కమిటి సభ్యులు లంబ లస్మయ్య , మద్దెల జగన్ దేవాదాయ శాఖ సిబ్బంది శివ కేశవ్, రవీందర్, శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు, లక్ష్మీపూర్ బ్రాంచ్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# వరి కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి

ధర్మపురి,ప్రభాతవార్త:




ధర్మపురి మండలంలోని జైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఇటీవల నిర్వహించిన వరి కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయని, దీనిపై అధికారులచే సమగ్ర విచారణ జరిపించాలని మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.ధర్మపురి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని దమ్మన్నపేట, రాజారం, నక్కల పేట తదితర గ్రామాల్లో రైతుల నుండి సన్న వడ్లు కొనుగోలు చేసి దొడ్డు వడ్లను కొనుగోలు చేసినట్టు రైతులకు ట్రక్ షీట్స్ ఇచ్చి, పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇట్టి విషయంలో ధర్మారం మండలానికి చెందిన రైస్ మిల్ నిర్వాహకుడు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో, జిల్లా అదనపు కలెక్టర్ విచారణ జరిపి సహకార సంఘం సీఈవో ను మాత్రమే సస్పెండ్ చేసి విచారణను ముగించారని ఆరోపించారు. వరి కొనుగోళ్లలో అవినీతి జరిగితే భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం నుండి వరి ధాన్యాన్ని సేకరించడాన్ని నిలిపివేసే ప్రమాదం ఉంటుందని అన్నారు.ఇట్టి విషయంలో ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించి అధికారుల చే సమగ్ర విచారణ జరిపించి, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు అయ్యోరి రాజేష్, ఒడ్నాల మల్లేశం, సంగి శేఖర్, చిలివేరి శ్యాం, బండారి రంజిత్,బండారి అశోక్,అయ్యోరి వేణుగోపాల్, సిరినేని నర్సయ్య, తరాళ్ళ కార్తీక్, అనంతుల లక్ష్మణ్,సుధాకర్, ఆసిఫ్, అక్కనపల్లి సురేందర్, వేముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

### జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్‌కి

### పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ విజ్ఞప్తి

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**ఉద్యోగ ఉపాధ్యాయ, జర్నలిస్ట్ కుటుంబాలకు వైద్య సేవలు అందించే వెల్ నెస్ హెల్త్ సెంటర్ ను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్



కుమార్ కి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్‌రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుంభాల శ్రీనివాసరెడ్డి వినతి పత్రం అందజేశారు. జనరల్ సర్జరీ కార్డియాలజీ నెఫ్రాలజీ పీడియాట్రిక్స్ న్యూరాలజీ డెర్మటాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను వెల్ నెస్ సెంటర్ లో అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు

# ధర్మపురి వార్త

## రీ పోలింగ్‌కై పైడిపల్లి గ్రామస్థుల నిరసన

వెల్గటూర్,డిసెంబర్20(ప్రభాత వార్త):



మండలంలో ఈ నెల 17వ తేదీన జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పైడిపల్లి గ్రామంలో ఎన్నికల కౌంటింగ్ లో అవకతవకలు జరిగాయని ఓ వర్గం అభ్యర్థి మద్దతు ధరలు ఎన్నికల రోజు నుండే ఆందోళనకు దిగారు.గత కొన్ని రోజులుగా గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.గ్రామంలో సర్పంచ్ గా ఎన్నికైన గంగుల మంగ అనుచరులు కౌంటింగ్ జరిపేటప్పుడు బ్యాలెట్ బాక్స్ మాయం చేశారని సమీప అభ్యర్థి జక్కుల మమత శేఖర్ వర్గీయులు ఎన్నికల రోజునే తీవ్ర ఆందోళనకు దిగి పోలీసులతో,సిబ్బందితో గొడవకు దిగారు.కౌంటింగ్ లో అవినీతికి పాల్పడి గెలిచారని.. రీ పోలింగ్ జరపాలని,సోమవారం జరిగే ప్రమాణ స్వీకారాన్ని ఆపివేయాలని డిమాండ్ చేస్తూ.. శనివారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.గ్రామస్థుల నిరసనకు ఉమ్మడి మండల భాజపా నాయకులు మద్దతు తెలిపారు. ఎంపీడీవో వెంకట్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.రీ పోలింగ్ జరిపే వరకు పోరాటం కొనసాగిస్తామని, గ్రామస్థులపై పెట్టిన అక్రమ కేసులు బేషరతుగా ఎత్తివేయాలని భాజపా నాయకులు కొమ్ము రాంబాబు,శేఖర్, నాయకులు డిమాండ్ చేశారు.

## గణిత పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా గణిత ఫోరమ్ ఆద్వర్యం లో మండలం లో ఆన్లైన్ లో నిర్వహించిన గణిత ప్రతిభ పరీక్షలో గొల్లపల్లి మండల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన గణిత పరీక్ష ప్రతిభ లో మండల కేంద్రానికి చెందిన కేజీబీవీ బాలికల పాఠశాల విద్యార్థిని జి భావన మండల టాపర్ గా నిలిచారు. ఎం సంజన జెడ్పీహెచ్ ఎస్ మల్లన్న పేట, జి.రిషిత రాఘవపట్నం ద్వితీయ స్థానం,కే శరణ్య, రాఘవపట్నం,సి హెచ్ అఖిల జెడ్పీహెచ్ ఎస్ చెందోలి విద్యార్థులు మూడవ స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచారు.. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగిత్యాల లో జరిగే పోటీ పరీక్షకు ఎంపిక అయ్యారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీఎన్నికలు సక్సెస్ మీట్

గీసుగొండ ప్రభాతవార్త.

గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు సజావుగా ముగిసినందున ఎన్నికలకు సహకరించిన పంచాయతీ కార్యదర్శిలు , గ్రామా పాలన అధికారులు,ఆఫీసు సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యులకు అభినందనలు తెలియజేయడానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సక్సెస్ మీటింగ్ జరుపుకోవడం జరిగింది .ఇందులో గౌరవ ఎంపీడీవో ఎన్నికలకు సహకరించిన అన్ని వర్గాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. తాసిల్దార్ రియాజుద్దీన్ మాట్లాడుతూ కలిసికట్టుగా ఉంటే ఏ పనైనా సులభంగా సాధించవచ్చని అందరికీ అభినందనలు తెలిపి శాలువాలతో అందరిని ఘనంగా సత్కరించారు.

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

## కలెక్టర్ పమేలా సత్పతి




<u>*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*</u>

జనవరి మాసంలో నిర్వహించే జాతీయ రహదారి భద్రతా మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలపై రవాణా, ఆర్ అండ్ బి, వైద్యశాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్, పోలీస్ విద్యాశాఖ తదితర అధికారులతో కలెక్టర్,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్లు భవనాల శాఖ అధికారులు నోడల్ ఆఫీసర్లుగా ఉంటూ మాస ఉత్సవాల నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలన్నారు. ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులు సమన్వయంతో నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్లను గుర్తించాలన్నారు. గత ఏడాది గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద తీసుకున్న చర్యలు వివరించాలని తెలిపారు. పాఠశాలలో, కళాశాలలో రోడ్డు భద్రతకు సంబంధించిన అవ గాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల అవగాహన కోసం గత ఏడాది 2800 మంది విద్యార్థులు ట్రాఫిక్ పార్కును సందర్శించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని తెలిపారు. ఆర్టీసీ, పాఠశాల బస్సులలో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఆర్టీసీ ఆర్.ఎం రాజు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు, పాల్గొన్నారు.



# ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..

<u>*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*</u>

బెజ్జంకి,ఇల్లంతకుంట మండలాల్లో సాగులో ఉన్న పంట భూములు దెబ్బతినకుండా సకాలంలో కాలువల ద్వారా నీరందిస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం ఇల్లంతకుంట మండలం అంతగిరి వద్ద అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి కాలువల ద్వారా నీరందించేందుకు ఆయన ఎస్సారెస్పీ అధికారులతో కలిసి గేట్లను ఎత్తివేశారు. అలాగే కందికట్కూర్ - వల్లంపట్ల గ్రామాల మధ్యగల మిడ్



మానేరు జలాశయం గేట్లను ఎత్తేసి నీటిని కాలువలకు విడుదల చేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల సాగులో ఉన్న 15వేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందన్నారు.అలాగే మిడ్ మానేరు నుంచి 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల ఆ మండలాల రైతులకు మేలు జరుగుతుందన్నారు. ముందుగానే నీరు విడుదల చేయడం వల్ల రైతులు వరినాట్లు వేసుకున్న రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. మిడ్ మానేరు నుంచి విడుదలైన నీరు గన్నేరువరం, ఇల్లంతకుంట మండలాల మీదుగా గౌరవెల్లి వరకు వెళుతుందని ఆయన చెప్పారు.ఇప్పుడున్న ఆయకట్టు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు.పర్యాటక కేంద్రంగా అంతగిరి అభివృద్ధిరాబోయే రోజుల్లో అంతగిరి(అన్నపూర్ణ ప్రాజెక్ట్ )ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. పర్యాటక కేంద్రంగా అంతగిరిని అభివృద్ధిపర్చాలనే ఈ ప్రాంత వాసుల కోరికను నెరవేర్చే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. అందులో భాగంగా ప్రభుత్వం దృష్టికి, ముఖ్యంగా పర్యాటకశాఖా మంత్రి జూపెల్లి కృష్ణారావు దృష్టికి తీసుకు వెళతానని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఎస్సీ, ఈఈ, డీఈలతోపాటు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, నవీన్, గూడ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తా.. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

<u>*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*</u>

హుజురాబాద్ నియోకవర్గ అభివృద్ధికి తన వంతుగా పూర్తి స్థాయిలో సహకరిస్తానని, ఈ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్దిదిద్దే బాధ్యత తనపై ఉందని ఎమ్మెల్సీ, రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యాక్షులు బల్మూరి వెంకట్ అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట పర్యటనలో భాగంగా హుజురాబాద్ చేరుకున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 107 గ్రామ పంచాయితీల్లో ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో 30కిపైగా స్థానాల్లో అభ్యర్థులు విజయం సాదించడం హుజురాబాద్ రాజకీయాల్లో వస్తున్న మార్పుకు నిదర్శనమన్నారు. తనకు రాజకీయంగా జన్మనిచ్చి, నేడు శాసనమండలి సభ్యునిగా ఈ స్థాయిలో నిలబెట్టిన హుజురాబాద్ ప్రాంత ఋణం తీర్చుకోవల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. తన ఎమ్మెల్సీ నిధుల్లో 80శాతం నిధులను హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ నిధులను కొత్తగా ఎన్నికైన సర్పంచుల ద్వారానే ఖర్చు చేసి గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్), ఎల్ఓసి వంటి అత్యవసర సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ పంచాయితీ ఎన్నికల్లో ప్రతిపక్షాల తీరును ఆయన తీవ్రంగా ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభంజనాన్ని అడ్డుకునేందుకు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అనైతిక పొత్తు పెట్టుకున్నాయని, అయినప్పటికి ప్రజలు కాంగ్రెస్ సిద్దాంతాల వైపు, సంక్షేమ పథకాలువైపు నిలిచారని వెంకట్ అన్నారు. ఎన్ని కుట్రలు చేసిన, ప్రజలు ప్రజాస్వామ్య పద్దతిలో కాంగ్రెస్ వైపే నిలిచారన్నారు. తమ పార్టీ మద్దతుదారులకే కాకుండా గెలిచిన స్వతంత్ర్య అభ్యర్థులు సైతం ప్రభుత్వం చేస్తున్న అభివృద్దిని చూసి కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. రాజకీయంగా తాను ఎదగడానాకి హుజురాబాద్ నియోజకవర్గమే ప్రధాన కారణమని, ఇక్కడి కార్యకర్తలు, ప్రజలు నాపై చూపిన ప్రేమే నన్ను ఈ స్థాయికి చేర్చిందన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించడంతో పాటు తన వంతుగా పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు. అనంతరం ఇటీవల పంచాయితీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా శాలువాలతో సన్మానించారు.

**హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని, గెలిచిన సర్పంచులు ఏ పార్టీ వారైన గ్రామాల్లో అభివృద్ది పనులు ఆగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అందరికి సమానంగా సహకరిస్తుతందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులందరూ కలిసికట్టుగా ఉండి హుజురాబాద్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా నియోజకవర్గంగా తీర్చిదిద్దుదామని ఆయన పిలుపునిచ్చారు.

బిఆర్ఎస్, బిజెపిలు కేవలం ఎన్నికల సమయంలో స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే పనిచేస్తాయని, ప్రజల మేలు కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఒక ఎమ్మెల్సీగా కాకుండా ఈ నియోజకవర్గంలో ప్రతి ఇంటి సభ్యునిగా ఉండి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని, హుజురాబాద్ అభివృద్ధికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, ఆరుకాల వీరేశలింగం, మొలుగూరి సదయ్య, ఇంగిలే రామారావులతో పాటు పలువురు పాల్గొన్నారు.



# రెట్టింపు ఉత్సాహంతో పనిచేయండి

## అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

<u>*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*</u>

పంచాయతీ ఎన్నికలు అందరూ కలిసి సమిష్టిగా పనిచేసి పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూశారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఎంపీడీవోలను పేర్కొన్నారు.పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా సమర్థవంతంగా విజయవంతంగా పూర్తి చేసినందుకు అదనపు కలెక్టర్ ను,జెడ్పి సీఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీడీవోలు పులబుకే అందించి అభినందించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితి తలెత్తకుండా నిర్వహించడంలో జిల్లాలోని మండలాల ఎంపీడీవోలు కీలకంగా పని చేశారన్నారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లోను ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ఎంపీడీవోలు ప్రత్యేకంగా కృషి చేయాలని సమస్యల పరిష్కారం లోను ముందుండాలని పేర్కొన్నారు.

